## గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయండి



5లో.. హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


# ఆగని మాఫీ మంటలు





2 లో..

రెన్యువల్ చేయకుండానే చేతులెత్తేసిన బ్యాంకులు

చేజారుతున్న రుణమాఫీ నిధులు

రైతుల నుంచి వెల్లువెత్తుతున్న అసంతృప్తి, నిరసనలు

బ్యాంకు సిబ్బందిని నిర్బంధిస్తున్న అన్నదాతలు

సమస్యల పరిష్కారంపై నిలదీస్తున్న కర్షకులు

నీళ్ళు నములుతున్న నిర్వాహకులు

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** నెలలు గడుస్తున్నా .. రుణమాఫీ చిక్కుముడులు వీడకపోవడంతో జిల్లాలో రుణమాఫీ మంటలు ఆగడం లేదు. దీంతో ఇంకా అన్నదాతల ఆక్రోశాలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. అన్ని అర్హతలు ఉన్నా అనేక మంది అన్నదాతలకు రుణమాఫీ నిధులు అందకుండా పోతుండడంతో జిల్లా వ్యాప్తంగా నిరసనలు అసంతృప్తి ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. సహకార సంఘాల్లో కనీసం 50 శాతం మంది రైతులకు అర్హత ఉండి రుణమాఫీ జాబితాలో చోటు దక్కలేదు.

# కలెక్టర్ గారు ఇవిగో సాక్ష్యాలు



2 లో..



**ములుగు, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ధాన్యం రవాణ కోసం నిర్వహించిన ట్రాన్స్‌పోర్టు వాహనాల టెండర్ సెక్టర్ 1 లో నిబంధనలు అతిక్రమించారు. ధాన్యం తరలింపులో కంటేనర్‌లను వినియోగించరాదని స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ సెక్టార్ 1 కు బిడ్డర్ దాఖలు చేసిన వరంగల్‌కు చెందిన నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టు టెండర్ దరఖాస్తులో 20 ఓన్ వెహికిల్స్‌కు సంబంధించిన వాహనాలలో సగానికి పైగా కంటైనర్‌లే ఉన్నాయి.

ధాన్యం వాహనాల టెండర్‌లో సెక్టర్ । బిడ్డర్‌లో సమర్పించిన కంటైనర్‌ల సాక్ష్యాలివిగో

జాయింట్ కలెక్టర్‌ను తప్పుదోవ పట్టిస్తున్న సివిల్ సప్లై డీఎం

నిబంధనల ప్రకారం లేని సెక్టర్ । ఎల్ । బిడ్డర్‌ను డిస్ క్వాలిఫై చేసి

అర్హత కలిగిన బిడ్డర్‌కు కేటాయించాలి

## ఇన్‌ఫార్మర్ నెపంతో

# ఇద్దరిని ఉరితీసిన మావోయిస్టులు



2వ పేజిలో...



**ములుగు క్రైం, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఇద్దరు గ్రామస్తులను ఇన్‌ఫార్మర్ నెపంతో ప్రజాకోర్టు నిర్వహించి మరణశిక్ష విధించి ఉరి తీశారు. ఘటనకు సంబంధించి బాధ్యత వహిస్తూ మృతదేహాల వద్ద కరపత్రాలను బైరామ్‌ఘడ్ ఏరియా నక్సలైట్ల కమిటీ వదిలి వేశారు. రెండు రోజుల క్రితం జప్పెమార్క గ్రామానికి చెందిన మాద్వి సౌజా, పొడియం కోసలను నక్సలైట్లు కిడ్నాప్ చేశారు. దీంతో పాటు మిర్తూరులోని హస్టల్‌లో చదువుతున్న పొడియం హిద్మ అనే విద్యార్థిని కూడా కిడ్నాప్‌కు గురైంది. వీరి కోసం నక్సలైట్లు జప్పెమర్క గ్రామ అటవీలో ప్రజా కోర్టు నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో ప్రజాకోర్టు రేవులో నిలబెట్టారు.



## జిల్లాకేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి
- విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కృషిచేయాలి
- నిస్సహాయ మహిళలకు అండగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

16లో..

# ఆగని మాఫీ మంటలు

మొదటి పేజీ తరువాయి

కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల వివరాలను కొంతమంది రైతుల కుటుంబాలకు అంటగట్టడంతో అనేక కుటుంబాలు మాఫీ నిధులను అందుకోలేకపోయారు. దేవుడు వరమిచ్చినా.. పూజారి కనుకరించడం లేదన్న చందంగా భువనగిరి మండలం చందుపట్ల సహకార సంఘంలో పంట రుణాలు పొందిన రైతుల పరిస్థితి తయారయింది.. రుణమాఫీ కోసం ఎన్నో ఆశలతో ఎదురుచూసిన అన్నదాతలకు చివరకు నిరాశ మిగిలింది. ప్రభుత్వం నిర్ణయంతో తమ కష్టాలు తీరుతాయని భావించిన వారి ఆశలు ఆడియాసలే అయ్యాయి. మాఫికి తర్వాత ఉన్న జాబితాలో తమ పేరు ఎందుకు లేదో తెలియక పలువురు రైతులు అయోమయానికి గురవుతున్నారు. రుణమాఫీ జాబితాలో చోటు దక్కని రైతుల గోడును పరిష్కరించేందుకు స్పష్టమైన విధివిధానాలు లేకపోవడంతో తమ గోస ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో బక్కచిక్కిన బక్కరైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కాగా సర్వేలో భాగంగా కుటుంబసభ్యుల ఆధార్ నెంబర్లు, వారి వయస్సులు ఇతర వివరాలను సేకరించడంతో పాటు కుటుంబ పెద్దతో ఫోటో తీయాల్సి ఉంది. వారి సెల్ఫీ ఫోటోలను రైతులు ఇచ్చిన అఫిడవిట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. వివరాల సేకరణ ఎప్పుడు పూర్తి అవుతుందో, రుణమాఫీ ఎప్పుడు జరుగుతుందో అంతు పట్టడం లేదనే నిరాశ నిస్పృహలో రైతుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. మరో వైపు గత ఐదేండ్ల కాలంలో కుటుంబ పెద్ద చనిపోయిన రైతు కుటుంబాలు చాలా ఉన్నాయి. వారికి రుణమాఫీ కాలేదని అనేక చోట్ల నుంచి ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. దీనికి సంబంధించిన ఫార్మెట్‌లో ఎలాంటి కాలమ్స్ లేదని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అదనపు మొత్తంపై మార్గదర్శకాలు ఎప్పుడు ..?

ప్రస్తుతం రూ. 2లక్షల లోపు రుణం ఉన్న రైతులకే రుణమాఫీ వర్తింప జేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపై ఒక్క రూపాయి అదనంగా రుణం తీసుకుని ఉన్న మాఫీ వర్తింపజేయలేదు. రూ. 2లక్షల కంటే ఎక్కువ ఉన్న రుణం సొమ్మును రైతులు చెల్లించడానికే ప్రభుత్వం నుంచి రుణమాఫీ సొమ్ము జమ అవుతుందని అంటున్నారు. అయితే ఇందుకు వ్యవసాయ అధికారులు ఎలాంటి గ్యారెంటీ ఇవ్వడం లేదు. కొన్ని చోట్ల రైతులు ఇప్పటికే అదనపు మొత్తం చెల్లించి అధికారులను సంప్రదించారు. కానీ ఇప్పటి వరకు దీనికి సంబంధించిన మార్గదర్శకాలు రాలేదని చెపుతున్న అధికారులు కనీసం అవి ఎప్పుడు వస్తాయో కూడా చెప్పలేని నిస్సాహయ స్థితిలో ఉండడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

## ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరిని ఉరితీసిన మావోయిస్టులు

మొదటి పేజీ తరువాయి

ఈ ముగ్గురిని పోలీసు ఇన్‌ఫార్మర్‌లుగా నక్సలైట్లు ఆరోపించారు. ఆ తరువాత గ్రామస్తులు సమక్షంలో నక్సలైట్లు మాడ్వి సౌజా, పొడియం కోసాలకు మరణ శిక్ష విధించారు. గ్రామస్తులందరి ముందు చెట్టుకు తాడుతో ఉరివేశారు. దీంతో ఇద్దరు చనిపోయారు. పొడియం హిద్మ అనే విద్యార్థిని హెచ్చరించి వదిలేసినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మృతులిద్దరి మృతదేహాలను బంధువులకు అప్పగించారు. మృతదేహాల చిత్రాలను గురువారం నక్సలైట్లు విడుదల చేశారు.





# కలెక్టర్ గారు ఇవిగో సాక్ష్యాలు

మొదటి పేజీ తరువాయి

అందుకు సంబంధించిన సాక్ష్యాలను ప్రభాతవార్త సేకరించడం జరిగింది. టెండర్ నిబంధనల ప్రకారం అన్నీ పేపర్లు సరిగా ఉన్నాయా ? లేవా ? అనే విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించాల్సిన సివిల్ సప్లై అధికారులు అవేమి పట్టనట్టు వ్యవహరించి ములుగులో స్థానికంగా ఉండే లారీ యజమానుల పొట్టకొట్టేందుకు యత్నిస్తున్నారు. టెండర్లు వేసిన సమయంలో నిబంధనల ప్రకారం అన్నీ చూడాల్సి ఉండగా సెక్టర్ 1 బిడ్డర్ పేపర్లు సక్రమంగా లేనప్పటికీ వారు ఇచ్చిన వెహికిల్స్ కూడా నిబంధనల ప్రకారం లేకున్నా అన్నీ ఓకే అన్నారు. గత కొన్నేళ్లుగా ధాన్యం సరఫరా చేస్తున్న ములుగు కు చెందిన స్థానిక లారీ యజమానులు ప్రతి సంవత్సరం రెండు సెక్టర్లు దక్కించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యంను రైస్ మిల్లులకు తరలించే వారు. అలాంటి వారిని కాదని సివిల్ సప్లై డీఎం నిబంధనలు అతిక్రమించి టెండర్ దాఖలు చేసిన నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టు వారికి మద్దతు పలుకుతుండటం బాధాకరం. అయితే ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 9న టెండర్లు తెరవాల్సి ఉండగా, కొంత మంది అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్నారు. ఎవరైతే అభ్యంతరం తెలిపినారో వారికి సంబంధించిన టెండర్లు (2,3) లను ఓపెన్ చేయకుండా వారిని ఆవేదనకు గురిచేశారు. అదే రోజు అక్రమంగా సెక్టర్ 1 టెండర్‌లో పాల్గొన్న నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టు వారి టెండర్ ఓపెన్ చేయడం ఎంత వరకు సమంజసం. ఎంతో పారదర్శకంగా ఉండాల్సిన సంబంధిత అధికారులు సెక్టర్ 2, సెక్టర్ 3 వారికి చెందినవి ఓపెన్ చేయకుండా అక్రమాలకు పాల్పడిన సెక్టర్ 1 బిడ్డర్‌ను ఓపెన్ చేశారు. గత పది రోజుల నుండి టెండర్ల వ్యవహారం కొనసాగుతుండగా ములుగుకు చెందిన నిరుపేద లారీ యజమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. టెండర్ల విషయంలో కార్యాలయం లోపల జరిగే ఏ విషయమైన బయట చెప్పవద్దని సదరు అధికారి హుకుం జారీ చేశారు.ఎవరైనా చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఓ అధికారి అల్టీమేటం ఇచ్చినట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని లారీ యజమాని ప్రభాతవార్తకు తెలిపారు. మీరు కావాలని బయటికి సమాచారం ఇస్తున్నారని లేకుంటే నాలుగు గదుల మధ్య జరిగే విషయాలు బయటికి ఎలా తెలుస్తున్నాయని కొంత మంది అధికారులు అంటుండటంతో ఏం చేయాలో అర్థం కాక నానా ఇబ్బందులు పడుతున్నారు. కరువ మంటే కప్పకు కోపం, విడువమంటే పాముకు కోపం అనే విధంగా కొంత మంది ములుగులో నిరుపేద లారీ ఓనర్ల పరిస్థితి ఉంది. పది రూపాయలు సంపాదించుకొని కుటుంబాన్ని పోషించుకుందామని అప్పులు చేసి ఫైనాన్స్‌లో లారీలు తీసుకుంటే ఈఎంఐలు కట్టలేని స్థితిలో ఉన్నామని, కొంత మంది నిరుపేద లారీ యజమానులు ఆవేదన చెందుతున్నారు. ములుగు జిల్లాలో రైతుల సౌలభ్యం కోసం అధికారులు సెక్టార్లు రెండు నుండి మూడు కు పెంచడం మంచి పరిణామమే అయినప్పటికీ, టెండర్ల నిర్వహణ విషయంలో అనేక అవకతవకలకు పాల్పడుతున్నారు. అవినీతి, అక్రమాలను నియంత్రించాల్సిన ఉన్నతాధికారులే ఇలాంటి వ్యవహారాలకు పాల్పడితే కింది స్థాయి ఉద్యోగుల సంగతేంటని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే నాగార్జున లాజిస్టిక్ ప్రభాకర్ రెడ్డి నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టు యజమానితో కుమ్మక్కై ములుగు లో ధాన్యం రవాణ టెండర్‌ను దక్కించుకోవడాని నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టు మరియు నాగార్జున లాజిస్టిక్ వారు దక్కించుకోవడానికి పన్నిన పన్నాగంగా తెలుస్తుంది.

### కంటైనర్‌లలో ధాన్యం సరఫరా ఎలా చేస్తారు ?
### హమాలీల ఆరోగ్యానికి పొంచి ఉన్న ప్రమాదం?
### జిల్లా కలెక్టర్ స్పందించి పారదర్శకంగా విచారణ చేయాలి
### ములుగు నిరుపేదల లారీ యజమానులు

ములుగు జిల్లాలో 2024, 2025 ఖరీఫ్, రబీ సీజన్‌కు గాను ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేసేందుకు ఇటీవల నిర్వహించిన టెండర్‌లలో పలు అవినీతి అక్రమాలు జరిగినట్లుగా తెలుస్తుంది. సెక్టర్ 1 బిడ్డర్ నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టు వారు సమర్పించిన లారీలు సగానికి పైగా కంటైనర్‌లే ఉన్నట్లు ప్రభాతవార్త పరిశీలనలో తేలింది. అందుకు సంబంధించిన సాక్ష్యాలను లారీలు, వాటి నెంబర్‌లతో ప్రచురించడం జరుగుతుంది. కంటేనర్‌లు గూడ్స్ వాహనాలు అయినప్పటికీ అందులో ధాన్యం బస్తాలు ఎలా తరలిస్తారు ? హమాలీలు కంటైనర్‌లలో బస్తాలు లోడ్ చేసే టప్పుడు శ్వాస ఆడుతుందా ?, చెమటలు పోసి త్వరగా అలసిపోతారు. వారి ఆరోగ్యానికి పెను ప్రమాదం పొంచి ఉండేలా ఉంది. ఇవన్నీ తనకేమీ పట్టనట్లు సివిల్ సప్లై డీఎం వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధాన్యం తరలింపులో ముఖ్యంగా ఓపెన్ బాడీ లారీలు వినియోగించాల్సి ఉంటుంది. ఈ లారీలు గ్రామాలలో సులువుగా తిరుగగలుగుతాయి. అలాగే ఎండలో పనిచేసే హమాలీలకు ఎలాంటి అనారోగ్యం వాటిల్లదనడంలో ఎలాంటి సందేహం లేదు.

### లారీ అసోసియేషన్‌తో వార్తపై ఖండన
### అసోసియేషన్ వారు ధృవీకరిస్తే సరిపోతుందా ?

ధాన్యం రవాణలో వాహనాల టెండర్ల విషయంలో ప్రభాతవార్త గత నాలుగు రోజులుగా ఇన్వెస్టిగేషన్ చేసి వివరాలు, ఆధారాలు సేకరించి గురువారం జిల్లా ట్యాబ్లాయిడ్‌లో బ్యానర్ ఐటెంగా ప్రచురించింది. దీనితో ఖంగు తిన్న సివిల్ సప్లై అధికారులు అసోసియేషన్ వారితో వార్త పత్రికలో వచ్చిన వార్త నిజం కాదని ఖండన ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. ఖండన, వివరణ విషయంలో ఏం తెలియని లారీ అసోసియేషన్ ములుగు జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పత్రికా నిబంధనల ప్రకారం ఒక విశ్లేషణాత్మక వార్త ఒక పత్రికలో వస్తే అదే పత్రికలో వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. అవేమి తెలియని అసోసియేషన్ వారు, అధికారుల మెప్పు కోసం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రభాతవార్తకు ప్రెస్‌నోట్ పంపించారు. అయితే అందులోని సారమేమిటంటే టెండర్‌లలో అధికారులు ఎలాంటి అవకతవకలు పాల్పడలేదని, అన్ని సజావుగానే ఉన్నాయని, కొంత మంది కావాలని తప్పుడు వార్తలు రాయిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే టెండర్‌ల లో జరిగిన అక్రమాలను, అందుకు బాధ్యులైన అధికారులపై వార్త పత్రికలో ప్రచురితం చేయడం జరిగింది. ఈ వార్తలో నిరుపేద లారీ యజమానులకు న్యాయం జరిగి లబ్ది చేకూరేలా ప్రభాతవార్త కృషి చేస్తుంటే అసోసియేషన్ వారు అవినీతి అధికారులకు మద్దతుగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఖండించడం వారి అవివేకానికి అద్దంపడుతుంది. ఏదీ ఏమైనా టెండర్‌లలో జరిగిన అక్రమాలను ప్రభాతవార్త వెలికి తీసి, నిబంధనలకు విరుద్ధంగా బిడ్డర్ వేసిన సెక్టార్ 1 నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టు టెండర్‌ను రద్దు చేసి అర్హత కలిగిన బిడ్డర్‌కు ఇవ్వాలని నిరుపేద లారీ యజమానులు కోరుతున్నారు.











# ఆర్ఎంపి వైద్యులపై టీజీఎంసి దాడులు ప్రభుత్వ దాడులే: తడుక అశోక్‌గౌడ్

నల్లబెల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో ప్రథమ చికిత్స వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపిలపై టీజీఎంసీ, ఎన్ఎంసి, జిల్లా వైద్యాధికారుల దాడులు ముమ్మాటికి రాష్ట్ర ప్రబుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాడులే అని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి తడుక అశోక్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్యశాలల్లో గుర్తింపు పొందిన వైద్యులు కేవలం గంటా రెండు గంటలు మాత్రమే విధులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. గ్రామీణ ప్రాంతాలలో అనునిత్యం ప్రథమ చికిత్సతో పాటు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి వైద్యులపై ఇలా ఆయా వైద్య శాఖల అధికారులు టాస్క్ ఫోర్సు పేరుతో దాడులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పథనానికి కారణం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన ఆయుష్మాన్ భారత్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ పట్టిస్తూ స్వాహా చేస్తుందని ఈ తరుణంలో పది లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ ఉచిత వైద్యం పేద ప్రజలకు అందని ద్రాక్ష పండులా మారిందని ఈ పరిణామం



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పక్క గ్రామీణ ప్రాంతాలలో రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద కుటుంబాలు కార్పొరేట్ వైద్యం, పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపి, పీఎంపీ వైద్యులు ప్రథమ చికిత్స రూపంలో వైద్య సేవలు అందించి వారిని కాపాడుతున్నారని, ఏదో ఒక చోట ఆర్ఎంపీ, పీఎంపీల వల్ల జరిగిన తప్పులు సాకుగా చూపి ఇలా గ్రామీణ వైద్యులపై అధికారులచే దాడులు చేయించడం కేసులు నమోదు చేయడం దివాళకోరు ప్రభుత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఆరోగ్య శ్రీ పథకాన్ని సక్రమంగా నిర్వహించి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఆయుష్మాన్ భారత్ నిధులను ప్రజలకు నేరుగా అందించడమే కాక ఆర్ఎంపి, పీఎంపి వైద్యులపై దాడులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం బేషరతుగా నిలిపి వేసి గ్రామీణ వైద్యులకు తగు శిక్షణ ఇచ్చి ప్రజా సేవలో ఉండేవిధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆర్ఎంపి పీఎంపీ వైద్యులకు అండగా నిలుస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వినాయకుడి నిమర్జన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



పట్టణ శివారు దామర చెరువు వద్ద జరుగుతున్న వినాయకుడి నిమర్జన పనులను అధికారులతో కలిసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక నిమర్జన ప్రాంతంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నిమర్జనానికి వచ్చే భక్తుల వాహనాలకు ఆటంకం లేకుండా చూడటంతో పాటు నిమర్జనం చేసే యంత్రాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో గణపతికి ప్రత్యేక పూజలు

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



నర్సంపేట నియోజక వర్గం మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమం 6వ రోజు గణ పతికి ఇష్టమైనటువంటి ఉద్రాల్ల మాలలతో భక్తి శ్రద్దలతో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్య అయ్యగారిచే ఘనంగా జరిపించారు. కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులోని ప్రజలందరూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని చెప్పి ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వ్యాపారంలో విద్యలో ప్రతి ఒక్కరూ రాణించాలని ఆ దేవుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాపెల్లా సతీష్ దంపతులు, నాగిశెట్టి ప్రణిత ప్రవీణ్ దంపతులు, ఎదురబోయిన మౌనిక నవీన్ దంపతులు, అదర్‌సండె రమదేవి రాజు దంపతలు, రావిళ్ల సుమతి రమేష్, ఎదురబోయిన రామస్వామి, తౌటం వెన్నెల నిశాంత్, బొల్లా సుమ అశోక్, గండె కోటేశ్వరి, రాళ్ల బండి సరోజన, కొలపద్మ, వార్డులోని ప్రజలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం శాంతి యుతంగా జరుపుకోవాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



గణపతి నవరాత్రులను పురస్కరిం చుకొని వినాయక నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచన మేరకు శాంతి యుతం గా నిర్వహించుకోవాలని తహసీల్దార్ ముప్పుకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో కార్యాలయంలోని వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో పాటు పంచాయతీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని వినాయక నిమజ్జనం జరిగే పెద్ద చెరువు ప్రాంతాన్ని వారు సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చిన్న పిల్లలతో పాటు వృద్దులను, ఈత రాని వాళ్లను చెరువులను నిమజ్జనం చేసే చోటికి దూరంగా ఉండేవిధంగా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా, ఎలాంటి పోటీ లేకుండా క్రమ పద్దతిలో చేసుకోవాలని ఆయన మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడివో నర్సింహమూర్తి, మండల పంచాయతీ అధికారి రవి, ఐబి అధికారులు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూళించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నిర్మూళించి బాలికలు అన్నిరంగాల్లో ముందుకు సాగాలని బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పీ.కాంతారావు అన్నారు. గురువారం కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ టీ.శిరీష ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలపై లైంగిక వేధింపులు బాలల అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ షేర్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కార్యక్రమాలను, బాల బాలికల రక్షణ, పరిరక్షణ గూర్చి బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో "తస్మాత్ జాగ్రత్త గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఇందులో ఇంచార్జి అరుణకుమారి, మేడం వాణి, ఉపాధ్యాయుల బృందం, కమ్యూనిటీ మొబిలైజర్స్ ప్రశాంతి, కల్పన తదితులు పాల్గొన్నారు.

# సుభాష్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో మహాన్నదానం

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



నర్సంపేట సుభాష్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మహాఅన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, సుభాషన యూత్ అధ్యక్షులు పాలాయి ప్రణయ్, ఉప్పుల ప్రశాంత్, జల్ల శ్రీనివాస్, అభినయ్, రాజు, కృష్ణ, పుప్పాల రాజన్న, భూపతి అఖిల్, రవివర్మ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులే ఆపదలో ప్రజా సేవలకులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మారుమూల పల్లెలు గ్రామాల్లో ఉంటున్న గ్రామీణ వైద్యులే ఆపదలో ప్రజాసేవ కులుగా నిలుస్తారని గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ అధ్యక్షుడు నార్లపురం ఐలయ్య అన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల తీరును నిరసిస్తూ గ్రామీణ వైద్యులు ఈ నెల 9 నుండి 12 వరకు చేపట్టిన సేవ నిలుపుదల నిరసన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయి. ఇందులో భాగంగా గురువారం గ్రామీణ వైద్యులు రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయంతో ఉన్న వ్యక్తికి ప్రథమ చికిత్స చేయడం గ్రామీణ వైద్యుల ప్రథమ కర్తవ్యం అన్నారు. అలాంటివారు ఎంతో మంది ప్రాణాలు కాపాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఊరిలో ఉంటూ మాకు కనీసం అవసరానికి పనికి వచ్చే గ్రామీణ వైద్యులను ప్రథమ చికిత్స చేయడం చట్టరిత్యా నేరం అనడం బాదాకరమని వాపోయారు. అర్హత కలిగిన వైద్యులు గ్రామాల్లో నిరంతరం అందుబాటులో ఉండకపోవడం ఓ కారణమన్నారు. ఇలాంటి సమయంలో గ్రామీణ వైద్యులు తమకు తోచిన ప్రథమ చికిత్స చేసి పెద్ద ఆసుపత్రికి పంపించేవారు. ఇప్పటికైనా ప్రభుత్వం దాడులను ఆపి గ్రామీణ వైద్యుల సంక్షేమానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, డివిజన్ కోశాధికారి జన్ను నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తిస్వామిగౌడ్, ఉపాధ్యక్షులు జగన్, దేవేందర్, అనిల్, సుధాకర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ కాలనీలో వైద్య శిబిరం

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



పట్టణంలోని టిఆర్ఎస్ కాలనీలో బాంజిపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట మూడవ పల్లె దావఖాన డాక్టర్ శ్రావణ్ 26మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఇండ్ల పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉంటున్నందున ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అదేవిధంగా ఈగలు దోమలు వాడకుండా చూసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటిని వేడిచేసి చల్లార్చాక తగితే మంచిదని, వేడిగా ఉన్న వస్తువులను మాత్రమే భోజనం చేయాలని తెలిపారు. ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ఐవి రోగుల పట్ల వివక్షత తగదు

నల్లబెల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

హెచ్ఐవి వ్యాధి సోకిన రోగుల పట్ల వివక్షత తగదని, వారిని అక్కున చేర్చుకొని ధైర్యం నింపేలా ప్రతి వ్యక్తి మెలగాలని వైఆర్‌టి కేఆర్ లింక్ వర్కర్స్ స్కీమ్ వర్కర్ సామల వీరన్న పేర్కొన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్, టీబీ వ్యాప్తి, నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రఘువీర్, ఉపాధ్యాయ బృందం ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు

నల్లబెల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఇటీవల నల్లబెల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ముప్పు కృష్ణను నల్లబెల్లి మండల తహసీల్దార్లు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మండల ప్రజలకు కార్యాలయానికి సంబంధించిన సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి లీల దామోదర్, మండల అధ్యక్షుడు యార మధూకర్, ఉపాధ్యక్షులు నాగపూరి కృష్ణమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు ఏరుకొండ సదయ్య, పొలుదాసరి బిక్షపతి, స్థానిక మండల కమిటీ సభ్యులు చంద్రాచారి, మల్లారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగవత ఉద్ధవ దినం, పోతన జయంతి

పాలకుర్తి, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో 2024 పోతన అస్తిత్వ చిహ్నాలైన చారిత్రక ఆధారాలను కాపాడుకుంటూ ఆయన కావ్యాలు, జీవన వైవిధ్యం ద్వారా అందించిన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలన్నారు చరిత్ర పరిశోధకులు, ఆధ్యాత్మికవేత్త కెవిజి.కృష్ణమాచార్య. పోతన సాహిత్య కళావేదిక, పోతన గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రామంలోని పోతన స్మారక మందిరంలో జరిగిన కార్యక్రమానికి కృష్ణమాచార్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు మాన్యపు భుజేందర్ అధ్యక్షత వహించగా దేవసాని ఉపేందర్ సంయోజకుడుగా వ్యవహరించారు. కవి అంకాల సోమయ్య మాట్లాడుతూ పోతన చూపిన భక్తి మార్గాన్ని అనుసరిస్తే ఎలాంటి సమస్యలు ఉండవని తెలిపారు. సోమ అశోక్‌బాబు మాట్లాడుతూ బమ్మెర వారసత్వ సంపదను కాపాడుకోవడానికి అందరూ ఒక్కటై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పోతన నడియాడిన ప్రాంతాలని పరిరక్షిస్తూ పోతన అడుగుజాడల్లో నడుస్తు సామాజికంగా, ఆధ్యాత్మికంగా చైతన్యంతో సాగాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పోతన విగ్రహ దాత కొత్తోజు నాగాచారి,జలగం నాగభూషణం, దేవసాని నరేష్, దారా శంకరయ్య, ప్రధానోపాధ్యాయుడు ముచ్చింతల రామ్ మోహన్‌రావు, పెంతల అశోక్, సోమసత్యం, జోగు సుదర్శన్, పోతన భజన బృందం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

## వాసవీకాలనీలో కుంకుమపూజలు

జనగామ టౌన్, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) :



జనగామ పట్టణంలోని గణపతి మండపాల్లో వినాయకుడికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గురువారం వాసవిగణేష్ ఉత్సవ కమిటీ వాసవి కాలనీ కన్వీనర్ గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్దఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధల నడుమ కుంకుమ పూజ నిర్వహించారు. కాలనీ మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరీ మరణం వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు

పాలకుర్తి, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) :



కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకు, పోరాటాలకు తీరని లోటు అని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. సీతారాం ఏచూరి చిన్నతనం నుంచే సోషలిస్టు భావాలతో ఢిల్లీ యూనివర్సిటీ మొదలుకొని ఎమర్జెన్సీ కాలం నుంచి నేటీ వరకు మతోన్మాద బీజేపీ ఎత్తులను ఎప్పటికప్పుడు పసిగడుతూ వామపక్ష లౌకిక శక్తులను ఏకం చేయడంలో నేర్పరి అయిన ఏచూరి మరణం దేశానికి నష్టం అన్నారు.

## పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

తరిగొప్పుల, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) :



విజయ పాల ఉత్పత్తిదారుల మండల అధ్యక్షుడిగా అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన జొన్నగోని రాజుగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలకేంద్రంలో గురువారం గ్రామాల పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు సమావేశం నిర్వహించి మండల అధ్యక్షుడిగా రాజును ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారం, సంక్షేమంకోసం నిరంతరం కృషిచేస్తానని తెలిపారు.

## సేవాలాల్ సేన నూతన గ్రామ కమిటీ ఎన్నిక

తరిగొప్పుల, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) :



సేవాలాల్ సేనా మండల అధ్యక్షుడు సభవత్ అల్పతి నాయక్, మాజీ ఎంపీటీసీ భూక్య జూంలాల్‌నాయక్ ఆధ్వర్యంలో భోజ్యాతండా సేన గ్రామ నూతన కమిటీ ఏర్పాటు చేసి గ్రామ అధ్యక్షునిగా జాటోతు రాజేందర్, ఉపాధ్యక్షులు భూక్య రమేష్, ముడావత్ రవి, ప్రధాన కార్యదర్శి జాటోత్ సమ్మయ్య, కార్యదర్శిగా లావుడ్య తిరుపతి, భూక్య సాంబయ్య, అధికార ప్రతినిధి బానోతు సోమ్లా, లావుడ్య బీమ, కోశాధికారిగా ముడావత్ రాంసింగ్, రమేష్, గోపాల్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా ముడావత్ రఘుపతి, భూక్య అనిల్, సలహాదారులు జాటోతు దేవ దీప్లాను సభ్యులు బానోతు రమేష్, భూక్య ఆమోస్‌లను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సేవాలాల్ జిల్లా రైతు సేన అధ్యక్షులు ముడావత్ రాజునాయక్ హాజరై మాట్లాడుతూ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ప్రతి తండాలో సేవాలాల్ సేన విస్తరింపచేసి నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తూ సేవాలాల్ సేన ముందుకు వెళ్లుతుందన్నారు. కార్యక్రమంలో అజ్మీర కిషన్‌నాయక్, ప్రవీన్‌నాయక్, సుమన్‌నాయక్, జానునాయక్, భీమ్, దేవా, దిప్ల, తిరుపతి, సోమ్లు, సమ్మయ్య, సంపత్, కిషన్ పాల్గొన్నారు.

## ఘనంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేకపూజలు

దేవరుప్పుల, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) :



దేవరుప్పుల మండలకేంద్రంలోని వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంక్షేమ సంఘం గణేష్ మండపం ఆధ్వర్యంలో బూత్పూరి అశోక్‌రెడ్డి-కల్పన దంపతులు గణేషుడికి ప్రత్యేకపూజలు, అర్చనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రెడ్డిసంఘం అధ్యక్షుడు ఈదునూరి రామచంద్రారెడ్డి, సెక్రటరీ నడిగె చలమారెడ్డి, ఈదునూరి నరసింహారెడ్డి, ఈదునూరి రాజు, మర్రి పట్టాభిరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, గోలి చిన్నఉప్పల్‌రెడ్డి, నడిదే యాదవరెడ్డి, కాసారపు సోమిరెడ్డి, ఈదునూరి లవకుశరెడ్డి, ఈదునూరి సోమిరెడ్డి, మర్రి మల్లారెడ్డి, మర్రి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య విగ్రహ మండలపాలకు 50కేజీల బియ్యం వితరణ

గార్ల, సెప్టెంబర్12 (ప్రభాతవార్త):



వినాయక చతుర్థి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో విఘ్నేశ్వరుడి ప్రతిమను ప్రతిష్టించి నిష్టగా పూజలందు కుంటున్న గణనాధుడి మండపాలకు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ భారతి దంపతులు 50కేజీల బియ్యం వితరణ చేశారు. గణేష్ నవరాత్రులలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 మండపాలను దంపతులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మండపాలను సందర్శించి పూజలలో పాల్గొని అనంతరం ఒక్కొక్క వినాయక మండపాలకు 50కేజీల బియ్యంను కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. మండపాలలో గణపయ్య భక్తిగా పూజలందుకోవాలని, సమన్వయంతో నవరాత్రులను ఘనంగా నిర్వహించుకోవాలని, ఆయా మండపాల కమిటీల సభ్యులు ఐకమత్యంతో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేసుకోవాలని వారు కోరారు. ప్రోత్సహించే విధంగా వినాయక మండపాలకు భక్తిగా ప్రోత్సహం చేయడం అభినందనీయమని, కమిటీల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గట్టు అనంతరాములు, మాజీఎంపిటిసి శీలంశెట్టి రమేష్, కోట ఉత్తరయ్య, పానుగంటి రాధాకృష్ణ, గాజుల గణేష్, రెడ్డిమల్ల ఉమేష్, రెడ్డిమల్ల సంపత్,తాళ్ళూరి శ్రీను, తాళ్ళూరి రవీందర్, మీగడశ్రీనివాస్, గంగావత్ అరుణ్,, చిరమర్తి చంద్రశేఖర్, బండారి వెంకట్, యాకూబ్‌పాష, గద్దపాటి నరసింహారావు, గుగులోత్ సాయికుమార్, అంకెపాక కిరణ్, సంగిశెట్టి ప్రభాకర్, తదితరులున్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## ట్రస్మా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కాటారం, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)



ట్రస్మా కాటారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యా యులకు గురువారం కాటారం మండలకేంద్రంలోని కేంబ్రిడ్జి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘన సన్మాన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటారం ఎస్సై మ్యాక అభినవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు జనగామ కార్తీక్ రావు, ఏరియా కమిటీ పరిధిలోని 18మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అవార్డుతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్మా ఏరియా కమిటీ అధ్యక్షులు కొట్టె శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాజబాబు, కోశాధికారి బి. వెంకటేష్ గౌడ్‌తో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సరైన పోషణ..ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పోషణ మాసోత్సవాలు


భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గురిజాల గడ్డ మరియు పెద్దకుంట పల్లి అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా 11వ వార్డు కౌన్సిలర్ రజిత, సూపర్‌వైజర్ అరుణ కార్యక్రమంలోపాల్గొని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషణ ఆహార ప్రదర్శన నిర్వహించి వాటి విలువలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరితో పోషణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మోతె అరుణ, అపర్ణ, ఏఎన్ఎం చంద్రకళ, ఆశాలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

బచ్చన్నపేట, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) :



బచ్చన్నపేట మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వరసిద్ది వినాయక నవరాత్రి మహోత్సవాలు ఆరవ రోజు పూజా కార్యక్రమంలో పిట్టల స్వప్న-సమ్మయ్య దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ యూత్ అధ్యక్షులు నీల కరుణాకర్, ఉపాధ్యక్షులు నీల నవీన్, కోశాధికారి పిట్టల రాములు మాట్లాడుతూ అన్న ప్రసాదం పంపిణీచేసిన దంపతులను అభినందించారు. ప్రతీ సంవత్సరం ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసేందుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయండి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*

గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం గణేష్ నిమజ్జన ప్రదేశాలైన కాజీపేట పరిధిలోని బంధం చెరువు, హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, హసన్పర్తిలోని పెద్ద చెరువులను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని తానీజ వాకడేలతో కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నిమజ్జనం ప్రదేశాలలో



విద్యుత్ దీపాలను బ్యారికేడింగ్‌ను ఏర్పాటు చేయాలని, క్రేన్లు, విగ్రహాలన నిమజ్జనానికి సరిపోను సిద్ధంగా ఉంచాలని వాహనాల రాకపోకలకు పకడ్బంధీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా డిసిపి సలీమా, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## డాల్ఫిన్ చిల్డ్రన్ ఆసుపత్రిలో పాప మృతి

**-డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆందోళన**

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



హన్మకొండ డాల్ఫిన్ చిల్డ్రన్ ఆసుపత్రిలో భూపాలపల్లి ఇస్సిపేటకు చెందిన జన్ను సాయిశ్రీ(6) మృతిచెందిన డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే పాపమృతిచెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బందువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ నెల 9వ జ్వరంతో ఆసుపత్రిలో చిన్నారి సాయిశ్రీని చేర్పించారు. పాప ఆరోగ్యం బాగానే ఉందని తొందరగానే కోలుకుంటుందని నమ్మిస్తూ వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, తమ పాప మృతికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీతారాం ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరని లోటు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



సీతారాం ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరని లోటని దోపిడి రహిత సమాజం కోసం సమ సమాజ నిర్మాణం కోసం ఆయన విషేషమైన కృషి చేశారు. మార్క్సిజం పట్ల అపారమైన పట్టున్న గొప్ప సైద్ధాంతిక వేత్త ఏచూరి మతోన్మాదాన్ని అన్ని సందర్భాలలో వీల్చి చెండాడి, భారత రాజకీయాలలో ప్రజల మధ్య ఐకయతను, భారత రాజ్యాంగాన్ని రక్షించడంలో విశేషమైన కృషి చేయడమే కాక ఆర్థిక విధానాలకు మతోన్మాదానికి ఉన్న లంకెని గుట్టు విప్పి చెప్పిన గొప్ప నాయకుడు అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా ఏర్పాటు అయిన ఇండియా వేదిక ఏర్పాటులో కీలక పాత్రను పోషించారు. వామపక్షాల ఐక్యతకు విషేషమైన కృషి చేశాడని పెట్టుబడి దారీ విధానానికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్థ మాత్రమేనని తుది శ్వాస విడిచే వరకు మనసా వాచా, కర్మణా అలుపెరగని సైద్ధాంతిక పోరాటం చేశాడని, పార్టీలో అగ్ర నాయకులు మొదలుకొని సాధారణ కార్యకర్తలకు ఆప్యాయంగా పలకరించే స్వభావం కలిగిన వ్యక్తిత్వం అయినది అని వారు లేని లోటు సిపిఎం పార్టీకి, యావత్ కార్మిక వర్గానికి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు.

- ప్రస్తుత రాజకీయ పరిణామాలలో ఏచూరి అమరత్వం తీరని లోటు
- ఏఐసిటియు హన్మకొండ జిల్లా కన్వీనర్ మొగిళి శ్రీనివాసరావు...

ప్రస్తుత రాజకీయ పరిణామాలలో సీతారాం ఏచూరి అమరత్వం యావత్ కార్మిక ఉద్యమానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ఏఐసిటియు హన్మకొండ జిల్లా కన్వీనర్ మొగిళి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. మనువాద, పాసిస్టు కార్పొరేట్ అనుకూల పాలక వర్గ పార్టీలు పరిపాలిస్తున్న కాలంలో ఐక్య సమరశీల పోరాటాలకు తీవ్ర విఘాతంగా భావిస్తూ వారి మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారికి ఏఐసిటియు హన్మకొండ జిల్లా కమిటీ తరుపున విప్లవ జోహార్లు అర్పించారు. పార్టీ నాయకత్వానికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కామ్రేడ్ సీతారాం ఏచూరికి విప్లవ నివాళ్లు అర్పిస్తున్నామని మొగిళి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త*



వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల(ఈవీఎంల)ను భద్రపరిచి గోదాములను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచి స్ట్రాంగ్ రూమ్ గోదాములకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాలు నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతాచర్యలు, సీసీ కెమెరాల నిరంతరం పర్యవేక్షణ పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**-మండల ప్రత్యేకాధికారి యం.నీరజ**

*పర్వతగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



గణేష్ నిమజ్జనంకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి యం.నీరజ అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారి యం.నీరజ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని లైట్లు ఏర్పాటు చేయాలని, పారిశుద్యం పనులు సక్రమంగా చేయించాలని, 17వ తేదిన నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో మొక్కలు నాటించాలని ఆదేశించారు. ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరు ప్రతి రోజు 8 లోపు డీఎస్ఆర్ అప్లోడ్ చేయాలని 100 శాతం ట్యాక్స్ వసూలు చేయాలన్నారు. అలాగే రేపు అన్ని గ్రామాల్లో డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రదర్శించాలని చెప్పారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి నీరజ, ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

*పర్వతగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. గురువారం టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండలములో వివిధ ప్రైమరి పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలి కోరారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు శాపంగా మారిన నూతన పెన్షన్ విధానం రద్దు చేసి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భండుకు ప్రసాద్, ఉమ్మడి జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి యూ.అశోక్, పర్వతగిరి మండల నాయకులు పి.సురేష్, పిండి మల్లికార్జున్, దోనం రమేషన, బిక్షపతి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలి

**-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*

ఇటీవల రాష్ట్రంలో కురిసన తుపాను వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరద బాధితులను కేంద్రం ఆదుకోవాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఐ ఆధ్వర్యంలో హన్మకొండలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన వరద నష్టాన్ని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం వరద బాధితులకు తక్షణ సహాయం అందజేయాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూపాలపల్లి, ములుగు మహబూబాబాద్, జనగామ, వరంగల్ హన్మకొండ జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే వరద వల్ల జరిగిన నస్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిని, రైతులు తీవ్రంగా నష్టపోయారని,ప్రైవేటు ఆస్తులకు భారీ నష్టం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వరదల వల్ల నష్టపోయిన వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. ఎన్నడూ లేని విధంగా తుఫాను వల్ల నష్టపోయిన ఈ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వ రైతులను, నిరాశ్రయులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్,జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు, మునిగాల బిక్షపతి, జకుబ్బు రాజుగౌడ్, కొట్టెపాక రవి, మండల కార్యదర్శి ఏశబోయిన శ్రీనివాస్, నాయకులు సారంగపాణి, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, ఆకునూరి అశోక్, ప్రణీత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవిపేటలో ఘనంగా పోషన్ అభియాన్ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ శిరీష

**ములుగు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** సెప్టెంబర్ మాసంలో నిర్వహించే పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ పరిధిలో గురువారం పోషణ అభియాన్ కార్యక్రమం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు సిడిపిఓ శిరీష హాజరయ్యారు. ఈ వేదికపైన హాజరైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషకాహారం, రక్త హీనత పై అవగాహన కల్పించారు. ప్రీ స్కూల్ పిల్లలకు ప్రింట్ అవగాహన పరిచయం, ప్రింట్ యొక్క భావన, పేజీని ఎలా పట్టుకోవాలి, పేజీలను ఎలా తిప్పాలి, ఒక దిశలో చదవడం మొదలైనవి, పిల్లలు కథల పుస్తకాలు చిత్రాల సహాయంతో కథను చదివించడానికి, కొన్ని సుపరిచిమైన పునరావృత/ప్రాస పదాలను సూచించడం, మరియు గుర్తించడం, పిల్లలు అక్షరాలు మరియు సంబంధిత శబ్దాలను గుర్తిస్తారు. అనే విసయాలపై వివరించారు. ప్రీ స్కూల్ కిట్‌లోని పుస్తకాలను, ఆట వస్తువులను ప్రదర్శించి, వాటి గురించి టీర్‌లకు వివరించడం జరిగింది. సిడిపీఓ మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ టీచర్ విహెచ్ఎస్ఎన్‌డి, గ్రోత్ మానిటరింగ్ కార్యక్రమాలు మరియు తక్కువ బరువు ఎత్తు ఉన్న పిల్లలను గుర్తించడం, సామాజిక వేడుకలు, గృహ సందర్శనలు,




ర్యాలీలు మొదలైన కార్యక్రమాలు చేయ్యాలని, ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఉండే లబ్దిదారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్థానిక అంగన్‌వాడీ టీచర్లు సంధ్య, మాధవి, లావణ్య, రజని, సబిత, గీత లు కూరగాయలు, ఇతర ఆహార పదార్ధాలతో ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, ఉపాధ్యాయులు సాంబయ్య, అనంత లక్ష్మి, శిరీష, అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్‌లు, ఏఎన్ఎంలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు పంచాయతీ రాజ్ శాఖ

### మంత్రి సీతక్క శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని శివతండ నుండి నౌశ్య తండా వరకు రూ. 1 కోటి 20 లక్షలు నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క), మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి గురువారం ప్రారంభించారు. అలాగే జాకారం గ్రామంలో రూ. 28 .25 లక్షలతో నిర్మించిన పాలశీతలీకరణ కేంద్రం భవనంను ప్రారంభించారు. ములుగు జిల్లా కేంద్రంలో 6 కోట్లు అంచనాలతో ములుగు, బుద్దారం రహదారిలో కి.మీ 0/) నుండి 1/0 (ములుగు పట్టణంలో) 4 వరుసల రహదారి నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క గురువారం మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి శంకుస్థాపన చేవారు. ములుగు మండలం పులిగుండం గ్రామంలో పులిగుండం నుండి చింతకుంట వరకు 70 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు ను మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్క రుణం తీర్చుకోలేనిది

### మారేడు గొండ చెరువు మరమ్మతుకు నిధులు రూ. 3 కోట్ల 66 లక్షలు మంజూరు

### ఆనందంలో బూర్గుపేట ఆయకట్టు రైతులు



**వెంకటాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట బూర్గుపేట గ్రామాల మధ్య ఉన్న మారేడు గొండ చెరువు మరమ్మతుకు ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు ఒక్కరోజులోనే చెరువు కట్టకు ఐదు చోట్ల గండ్లు పడి పొలాలు కొట్టుకుపోవడంతో పాటు ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు చనిపోయారు. దీనితో ఐబి అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఎన్నికల కోడ్ కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క చొరవ తీసుకొని నిధులు మంజూరుకు తీవ్రంగా కృషి చేసింది. మారేడు గొండ చెరువు ఆయకట్టు పరిధిలో అందరు చిన్న, సన్నకారు గిరిజన రైతులే అధికంగా ఉన్నారు. గత రెండు పంటలను ఆయకట్టు రైతులు నష్టపోయారు. ఈ క్రమంలో వార్త దినపత్రిలో ఎన్నో కథనాలు చెరువు మరమ్మతులపై ప్రచురించడం జరిగింది. ఇటీవల ఇక మారేడు గొండ చెరువు మరమ్మతులు లేనట్లేనా ?, మంత్రి సీతక్క తలుచుకుంటే నిధులు మంజూరవుతాయని వార్తను ప్రభాతవార్త దినపత్రిలో పతాక శీర్శికన



ప్రచురితమైంది. దీనితో నిరుపేద ప్రజల పక్షపాతి అయిన మంత్రి సీతక్క మారేడు గొండ చెరువు మరమ్మతుకు నిధులు మంజూరు విషయంలో చాలెంజ్‌గా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రూ. 3 కోట్ల 66 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ప్రజల కష్టాలు తెలిసిన మనిషిగా మంత్రి సీతక్క ప్రతి సమస్యపై స్పందించడం ములుగు ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు నిధులు తీసుకువచ్చి గురువారం రోడ్లు, భవనాలకు శంకుస్థాపనలు చేశారు. కాగా మారేడు గొండ చెరువు మరమ్మతుకు నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి సీతక్కకు ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన నాయకులు కొండ తిరుపతి, కట్టెకోళ్ల వెంకటేశ్, బానోతు భాస్కర్, బూర్గుపేట గ్రామానికి చెందిన బండి విజయ భాస్కర్ రావు, పోల్సాని భీంరావు, సామర్ల జయపాల్ రెడ్డి, మేకల రాజమౌళి, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట సాంబయ్య, అనంతరెడ్డి, తదితరులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

# వరద నష్టాలకు జాతీయ విపత్తుగా గుర్తించాలి

### 15 వేల కోట్లు ఆర్థిక సహాంయ అందించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్‌రావు

**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి పదిహను వేల కోట్ల రూపాయలను కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు అన్నారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కురసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు రోడ్లు చెరువులు, ఇండ్లు, పంటలు దెబ్బ తిన్నాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా గుర్తించి పదిహను వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి కేటాయించాలని



ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ. 30 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, జక్కుల ఐలయ్య, మామిడి నటరాజ్, మొలుగూరి రాంబాబు, కొక్కుల రాజేందర్, బిక్షపతి, రఘుపతి, బిక్షపతి, నరేష్, రాజు, రవి, ప్రశాంత్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.




# వార్త కథనానికి స్పందన

## విచారణకు ఆదేశించిన జాయింట్ కలెక్టర్

### ట్రాన్స్‌పోర్టు వాహనాల వెరిఫైకి ఆదేశించిన ములుగు జాయింట్ కలెక్టర్

**ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో 2024, 2025 సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌ల ధాన్యం తరలింపు కోసం సివిల్ సప్లై అధికారులు టెండర్‌లకు పిలిచారు. ఈ ధాన్యం రవాణ ట్రాన్స్‌పోర్టు టెండర్ల విషయంలో సివిల్ సప్లై అధికారులు నిబంధనలు అతిక్రమించారనే వార్త గురువారం వార్త దినపత్రికలో పతాక శీర్షికన ప్రచురితమైంది. ఈ కథనంపై స్పందించిన ములుగు అడిషనల్ (రెవెన్యూ) కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ విచారణ ప్రారంభించినట్లు తెలిసింది. అందులో భాగంగానే మొదటగా టెండర్ వేసిన వారు ఆ సమయంలో సమర్పించిన ధాన్యం ట్రాన్స్‌పోర్టు చేసే వాహనాల వివరాలను అందించాలని ములుగు జిల్లా రవాణ శాఖ అధికారిని ఆదేశించారు. సెక్టర్ 1, సెక్టర్ 2, సెక్టర్ 3 లు చెందిన మొత్తం 171 వాహనాల పూర్తి వివరాలను మూడు రోజుల్లో జేసి కార్యాలయానికి అందజేయాలని లెటర్‌లో పేర్కొన్నారు. ఈ టెండర్ల గోల్ మాల్ విషయంపై ములుగు జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. టెండర్‌లలో జరిగిన గోల్ మాల్ విషయంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు జిల్లా వాసులు కోరుతున్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం

### హాజరైన ములుగు టీఎన్జీవోస్ అధ్యక్షులు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య



**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన కేంద్ర కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. ములుగు జిల్లా తరపున ఈ సమావేశానికి టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్యలు హాజరయ్యారు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ బద్రు నాయక్ అకాల మరణం చెందారు. తెలంగాణ బంజార జాతి గిరిజన సమాజం ఒక మేధావిని సామాజికవేత్త సమావేశానికి. విద్యార్థి లోకానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల గురించి అనేక తీర్మాణాలు చేశారు.

# కంప్యూటర్ ఆపరేటర్ సాయి కిరణ్ మృతి తీరని లోటు

### ములుగు ఎంపీడీఓ రామకృష్ణ

**ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల ఉపాధిహామీ కంప్యూటర్ ఆపరేటర్ సాయి కిరణ్ గురువారం విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. తన ఆత్మకు శాంతి చేకూరాలని ములుగు జిల్లా ములుగు మండల కార్యాలయం లో సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ సర్దార్ గణేష్ టెక్నికల్ అసిస్టెంట్ లు సాలయ్య, సతీష్, రవీందర్, రాజేష్, విజయలక్ష్మి, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# దర్జాగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణ

**రోడ్లపైన తోపుడు బండ్లు, వాహనాలు నిలిపివేత**
**ప్రధాన రహదారిని ఆక్రమించిన వ్యాపారులు**
**ట్రాఫిక్ అస్తవ్యస్తం, నియంత్రణ శూన్యం**
**పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు**

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లను దర్జాగా ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహించడంతో టాఫిక్ జామై నిత్యం ప్రజలకు మరియు వాహనదారులు ప్రాణ సంకటంగా మారుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. పలువురు వ్యాపారస్తులు సైడ్ కాలువలు దాటి నడి రోడ్డుమీద వ్యాపారాలు నిర్వహిస్తున్న స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు ఇవేమీ మాకు పట్టవులే అన్న చందంగా వ్యవహరిస్తున్న తీరుతో పలు విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రధాన కూడళ్లల్లో రోడ్లపైనే తోపుడు బండ్లు పెట్టి వ్యాపారులు నిర్వహించుతుండటంతో రోడ్లపైనే వాహనదారులు వాహనాలు నిలుపుతుండటంతో ప్రతి నిత్యంట్రాపిక్ జామై ప్రజలు అనేక ఇబ్బందులకు గురువుతున్నారు. ఇవేమీ మాకు పట్టవన్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్న విమ్మయానికి గురి చేస్తుంది. ఏటూర్‌నాగారం మండల కేంద్రం నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండటంతో పెరుతున్న జనాభాకు అనుకూలంగా రోడ్లు వెడల్పు చేసినా అధికారుల నిర్లక్ష్యంతో ఫలితం శూన్యమని విమర్శలు వెల్లువెత్తున్నాయి. బస్టాండ్ కూడలి మరియు ప్రధాన కూడళ్లలో నలు వైపులా వచ్చే వాహనాలతో నిత్యం ట్రాపిక్ సమస్య ఏర్పడి ఎప్పుడు ఏం జరుగుతందోనని భయంకర పరిస్థితులు ఏర్పడు తన్నాయి. కొంత మంది వ్యాపారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి కిరాయిలకు ఇస్తూ



రోడ్లపైనే వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. చేపల మార్కెట్, కూరగాయల వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యాపారాలు నిర్వహించుతుంటంతో నిత్యం రద్దీ ఏర్పడి ట్రాపిక్‌కు అంతరాయం ఏర్పడుతుందనే ఆరోపణలు వెల్లవెత్తున్నాయి. ప్రధాన కూడళ్ల లో వ్యాపారాలు నిర్వహించే వారికి అధికారులు ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. స్థానిక పోలీసులు ప్రధాన కూడళ్లలో సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు ( టాపిక్ రద్దీని నివారిస్తూ రోడ్లపై వాహనాలు నిలపకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ట్రాపిక్ సమస్యను నియంత్రించి పుట్‌పాత్‌ల ఆక్రమణ తొలగించి, సైడ్ కాలువలు దాటి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు చేపట్టి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని పలువురు కోరుతున్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## యుడైస్ ప్లస్ పై అవగాహన సదస్సు

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో గురువారం యుడైస్ ప్లస్ పోర్టల్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్షా ప్లానింగ్ కో ఆర్డినేటర్ హర్షం రాజు హాజరై మాట్లాడుతూ యుడైస్ ప్లస్ పోర్టల్‌లో విద్యార్థుల వివరాలు మరియు ఉపాధ్యాయుల వివరాలు, పాఠశాల మౌలిక వసతుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాచారాన్ని అప్‌డేట్ చేయాలని సూచించారు. యుడైస్‌లో ఉన్న సమాచారం మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. యూనిఫామ్స్ ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేస్తారని తెలిపారు. నిర్ణీత గడువులోపు యుడైస్ సమాచారాన్ని అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం మండలం నోడల్ ఆఫీసర్ కొయ్యడ మల్లయ్య , కన్నాయిగూడెం మండల విద్యాధికారి రాజేష్ కుమార్, ఏటూర్‌నాగారం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సాంబశివరావు, సమగ్ర శిక్షా కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్‌పిలు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై దాడులను ఖండిస్తూ నిరసన

**వైద్య సేవలు బంద్**

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** గ్రామీణ వైద్యులపై టిజిఎంసి అండ్ ఐఎంఎ వైద్యాధికారుల దాడులను ఖండిస్తూ ఏటూర్‌నాగారం మండల ఆధరణ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వైద్యు లందరూ గురువారం వైద్యసేవలను బంద్ చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జిట్ట ఈశ్వర్ మరియు సంఘ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులపై తెలంగాణ వైద్య మండలి ఆధ్వర్యంలో చేపడుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందిస్తున్న గ్రామీణ వైద్య సేవలను మొదటిసారిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తించి పారామెడికల్ శిక్షణా తరగతులు ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా కష్టకాలంలో కూడా ఆర్ఎంపి, పీఎంపి వైద్యులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు వైద్య సేవలందించారని, ఈ సందరంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




పాదయాత్ర సమయంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, వెంటనే ప్రభుత్వం స్పందించి శిక్షణ తరగతులను పున ప్రారంభించి సర్టిఫికెట్లు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆధరణ గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు లక్ష్మణ్‌దేవ్, బొల్లా ని గౌరిశంకర్, బాపురావు, అల్లి నగేష్, చెన్న శ్రీను, అజ్మత్‌ఖాన్, పల్లా కిరణ్, అమరేందర్, అన్వేష్, నాగేశ్వరరావు, కిషన్‌రావు, రవి, స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి**



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి సీతక్కకు గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోడెం సారంగపాణి ఆధ్వర్యంలో పాత్రికేయులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టులు 25 సంవత్సరాల పైబడి పనిచేస్తు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేత కూడా ఎలాంటి సహకారం అందక ఆర్థిక సమస్యలతో సత మతమవుతూ కుటుంబాలను నెట్టుకొస్తున్నారని అన్నారు. గతంలో కూడా హామీ ఇచ్చినప్పటికీ నెరవేరక ఇప్పటివరకు ఆశతో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారని అన్నారు. ఇప్పటికే కొందరు ఆర్థిక, అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగిందని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు అనే ఆశయం తప్పక నెరవేరుతుంది అన్న అంశంపై కోటి ఆశలు పెట్టుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పాత్రికేయులకు సముచితస్థానం కల్పిస్తోంది ఈమధ్య హైదరాబాద్‌లో జరిగిన సమావేశమే అందుకు నిదర్శనం. మంత్రి సీతక్క హయాంలో పాత్రికేయులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు తప్పక లభిస్తాయి అన్న ఆశతో ఉన్నామని అన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడడం జరిగిందని అన్ని మండలాల పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రక్రియను ప్రారంభించాలని చెప్పడం జరిగింది. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, ఆ దిశగా ఇప్పటికే పనులు ప్రారంభించడం జరిగిందని జిల్లా పాత్రికేయుల అభీష్టం త్వరలోనే నెరవేరనుందని తప్పకుండా చేద్దామని పాత్రికేయులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు అంకం వినయ్ కుమార్, కార్యదర్శి సామా బుచ్చిరెడ్డి, కోశాధికారి బత్తిని వెంకట్, పగడాల వాసురెడ్డి, జన్నారపు రమేష్, నర్రా రఘువీర్, వేముల సతీష్, గుండెబోయిన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

**సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి**

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలం లో పసర గ్రామంలో సిపిఎం పార్టి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సంతాపం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా



కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ, సిపిఎం పార్టీ అఖిల భారత కార్యదర్శిగా పొలిట్ బ్యూరో సభ్యునిగా 1970 నుండి ఈరోజు వరకు సిపిఎం పార్టీలో విద్యార్థి దశ నుండి పనిచేస్తూ ఢిల్లీలోని జెఎన్టీయూ యూనివర్సిటీలో అధ్యక్షునిగా చేసి దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేస్తూ మూడు పర్యాయాలు రాజ్యసభన సభ్యునిగా కొనసాగి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన నాయకుడని దేశంలో కమ్యూనిస్టు పార్టీలకు అనేక ఆటుపోట్లు వచ్చిన సమయంలో ప్రధానంగా సోషలిస్టు విప్లవం రష్యాలో దెబ్బతిన్న తర్వాత ప్రపంచ దేశాలు తిరిగి మార్క్సిజం అజేయమని దేశంలో ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలను సమావేశపరిచి మార్క్సిజన్ అజేయమని అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తూ గురువారం మరణించడం జరిగింది. ఆయన లేని లోటు పార్టీ పుడుచలేదని ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని ఈ సదర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొదిలి చిట్టిబాబు, గొంది రాజేష్, గ్రామ కమిటీ సెక్రటరీ నాగరాజు కడారి, గ్రామ నాయకులు ముమ్మిడి ఉపేంద్రచారి, ఐలయ్య, సోమవల్లారెడ్డి, ఇట్టబోయిన రమేష్, పల్లెప రాజు, కందుల రాజేశ్వరి, బత్తిని సీత, రాజేశ్వరి, యానాల ధర్మారెడ్డి, రెడ్డి పురుషోత్తం రెడ్డి, కర్నాకర్ రెడ్డి, సప్పిడి యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ గ్రామ నివాసి మాదే బలరాం అనే వ్యక్తి చేపల వేటకోసం అడవిలోకి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తోలం వాగులోకి వెళ్లిన వ్యక్తి పిడుగురావడంతో, సమయానికి ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో, చేపలు పడుతున్న



వాగులోనే పడి మృత్యువాత చెందినాడు. మెట్లగూడెం గ్రామపంచాయితీ పరిధిలో ప్రాజెక్టునగరం గ్రామ నివాసి అయిన మాదే బలరాం సన్నాఫ్ లాలయ్య, 45 సంవత్సరాల వ్యక్తి చేపల వేట కోసం వెళ్లి చేపలు పడుతున్న వాగులోనే పిడుసురాగా అందులోనే పడి మరణించినాడు. మాదే బలరాం మరణంతో ప్రాజెక్టు నగరం గ్రామంలో విషాధ ఛాయలు నెలకొన్నాయి. మృతునికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు.

## శ్రీనగర్ పాఠశాలలో టై, బెల్టుల పంపిణీ

*ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని ఎంపీపీఎస్ శ్రీనగర్ పాఠశాలలో టై, బెల్టులు స్థానిక దాత మహేష్, అశోక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లి కొండ శ్రీనివాస్ కోరగానే దాతలు ఇద్దరు ముందుకు వచ్చారు. 20 మంది విద్యార్థులకు 2 వేల రూపాయల విలువగల టై, బెల్టులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, బిలవత్ రాజు, ల్యాదెళ్ళ, సుమన్, రాచర్ల, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. త్వరలో పాఠశాల పిల్లలకు డిజిటల్ క్లాసుల కోసం ఎల్ఈడీ టివి బహుకరించుటకు కూడా ఒప్పుకున్నారు.

# పాఠశాలల్లో మరమ్మత్తులు చేపట్టుటకు నివేదికలను సిద్ధం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ**

*భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త*

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కేజీబీవి, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టేందుకు ఇంజనీరింగ్ అధికారులు వాస్తవ నివేదికలు సిద్ధం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. గురువారం ఐడీసీఓ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కేజీబీవి, మోడల్ రెసిడెన్సియల్ వసతి గృహాల్లో మరమ్మతులు, ప్రాథమిక, కమ్యూనిటి ఆసుపత్రులు నిర్మాణ ప్రగతి పనులపై పంచాయతిరాజ్, గిరిజన సంక్షేమ, టీబీడబ్ల్యూఐడిసి, టీబీఎంఐడిసి, వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రెసిడెన్షియల్ వసతి గృహాలు 55 ఉన్నాయని, అట్టి వసతి గృహాలు మరమ్మతులు చేపట్టేందుకు సోమవారం వరకు అంచనా నివేదికలను అందజేయాలని సంబందిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఉప



ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాల నిర్మాణ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటీస్కాన్ యంత్రంకు ఏర్పాటుకు అయ్యే ఖర్చులకు ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు. మూడు నెలల వ్యవదిలో సిటీ స్కాన్ సేవలను అందుబాటులోకి తేవాలని అందుకొరకు యంత్రం ఏర్పాటుకు రూములో ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై ప్రతిపాదనలను ఇవ్వాలని ఆదేశించారు. వసతి గృహాల్లో మౌళిక సదూపాయాల కల్పనకు ఇదివరకే ఆయా శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మరమ్మతుల నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించటం జరిగిందన్నారు. ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో వసతి గృహాలను తనిఖీ చేసి వినియోగంలో ఉన్న ఆర్ఓ వాటర్ ప్లాంటు, నూతనంగా చేయాల్సిన ఏర్పాటు చేయాల్సిన ఆర్ఓ ప్లాంటులపై ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. మరుగుదొడ్ల మరమ్మతులు, అదనపు మరుగుదొడ్ల నిర్మాణం, తలుపులు, కిటికీలు ఏర్పాటు, రక్షిత మంచినీరు కోసం ఆర్ఓ వాటర్ ప్లాంట్, సోలార్ వాటర్ హీటర్, విద్యుత్ హీటర్ల ఏర్పాటు, కోతుల బెడద నివారణకు ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు లాంటి అవసరాలకు అంచనాలు ఇవ్వాలని కోరారు. జిల్లాలో నిర్మాణం పూర్తయిన ఆరోగ్య కేంద్రాలకు రంగులు వేయు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని , ఇంకా నిర్మాణంలో ఉన్న సబ్ సెంటర్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని చోట్ల నిర్మాణం మొదలుపెట్టని హెల్త్ సెంటర్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మదుసూదన్, పిఆర్ ఈఈ దిలిప్, ఈఈ దేవేందర్, ఈఈ ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష :కలెక్టర్

*పభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఈనెల 17వ తేదీన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా అందుకు తగిన ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వివిధ శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లపై గురువారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన మన జిల్లాలో జరిగే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరుకానున్నట్లు తెలియచేశారు. ఈసందర్భంగా వేడుకలరోజున అన్ని పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఉదయం 9.30గంటల వరకు జాతీయ జెండాను ఎగురవేయాలని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం, అమరులకు నివాళులు సమర్పించడం, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందుకు కార్యక్రమాల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. జనగామ ఏసీపీ పార్థసారథి, డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హాతీరామ్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఉద్యానవనశాఖ అధికారి శ్రీధర్‌రావు, సూపరింటెండెంట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ కుటుంబానికి వితరణ

*భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పుట్టల రమేష్ ఆకస్మిక మరణించగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ ఉద్యోగులు రూ.166301 విరాళాలను సేకరించారు. అందులో నుండి 150000లను పుట్టల రమేష్ కూతురు రాగిణి పేరున సుకన్య సంవృద్ది యోజన పథకం కింద పోస్టాఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేయటం జరిగింది. ఇట్టి మొత్తం పాపకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత పాప మాత్రమే మొత్తం పొందే విధంగా డిపాజిట్ చేయటం జరిగింది. గురువారం కలెక్టర్ రాహుల్‌శర్మ డిపాజిట్ బాండ్‌తో పాటు మిగిలిన మొత్తం 16301 నగదును రమేష్ భార్య రజితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం ఎంపిడివో ఎం శ్రీనివాస్, ఉపాధి హామీ పథకం ఏపిఓ ఎం కుమారస్వామి, ఉద్యోగులు నాగేందర్, మంగీలాల్, ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, షఫియోద్దిన్, రాజేందర్, శ్రీనివాస్, రాజకుమార్, సీసీ నవీన్ పాల్గొన్నారు.

## రావిరాల గ్రామాన్ని ప్రో,కొదండరాం సందర్శన

*నెల్లికుదురు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



ఇటీవల కురిసన వర్షాలకు వచ్చిన వరదలతో చెరువు తెగి వరదముంపుకు గురైన మండలంలోని రావిరాల గ్రామాన్ని ఎమ్మెల్సీ, ప్రో.కొదండరాం బుధవారం సందర్శించి గ్రామంలోని వరద బాదితులను కలిసి జరిగిన నష్టాన్ని,ప్రజలకు అందుతున్న సౌకర్యాలను,కూలిన ఇండ్లను,తెగిన చెరువును పరిశీలించారు.గ్రామంలో ఇటీవల ఓ వృద్దురాలు మృతి చెందటంతో ఆ కుటుంబాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...వరద మంపుకు రావిరాల గ్రామ ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిందని,ప్రజలకు కలిగిన వివిద రకాల నష్టాలకు ప్రభుత్వ సత్వర సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడటంతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ప్రజలకు న్యాయం జరిగేలా కృషిచేస్తామని రావిరాల ప్రజలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి

**ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేపట్టాలి**

**సమీక్షలో జిల్లా కలెక్టర్**

*కాళేశ్వరం, సెప్టెంబర్12, ప్రభాతవార్త*

ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలోని రాజరాజేశ్వర వసతి గృహంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కిరణ్ కరేతో కలసి రెవిన్యూ, పోలీస్, పంచాయతి, ఆర్‌డబ్ల్యూస్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, నేషనల్ హైవే, విద్యుత్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, మత్స్యశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16, 17 తేదీలలో కాళేశ్వరం వద్ద గోదావరిలో వినాయక నిమజ్జనానికి భూపాలపల్లి, ములుగు, వరంగల్ జిల్లాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు యంత్రాంగం సూచనలు పాటించాలని తెలిపారు. నిమజ్జన



కార్యక్రమాలు పర్యవేక్షణకు అధికారులకు విధులు కేటాయించామని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు విధులు నిర్వహించాలని తెలిపారు. నిమజ్జనం చేయడానికి రెండు పాయింట్లు అలాగే రెండు క్రేన్‌లు ఏర్పాటు చేయటం జరిగిందని, నిమజ్జనం కోసం వచ్చే భక్తులు జిల్లా యంత్రాంగం నిర్ధేశించిన ప్రదేశం వరకే అనుమతి ఉంటుందని భక్తులు సహకరించాలని సూచించారు. నిరంతర పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. త్రాగునీరు, విద్యుత్‌కు అంతారాయం జరగకుండా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టారు. గజ ఈతగాల్లు లైఫ్ జాకెట్లు ధరించి సిద్దంగా ఉండాలని, ఇటివల వర్షాల కారణంగా గుంటలు పడిన రహదారులను మరమ్మతులు చేపట్టాలని, వాహనాల రాకపోకలకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు పాటాంచాలని తెలిపారు. మరుగుదొడ్లు గుర్తించే విధంగా సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ఏదేని సమస్య వస్తే అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. 9 రోజలు పాటు నైవేద్యం అందుకున్న వినాయకుడు గంగమ్మ ఓడికి చేరుతున్నాడని, ఎలాంటి అపశృతులు జరగకుండా భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా నిమజ్జనోత్సవం జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈ విషయంలో ఏర్పాట్లను కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు మద్యం విక్రయాలు నిలిపివేయాలని సూచించారు. ఎస్పీ కిరణ్‌ఖరే మాట్లాడుతూ పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్ర కొనసాగే మార్గాలలో పటిష్టమైన నిఘా ఉంటుందని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్దంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*

జిల్లాలో జిల్లా పరిషత్, మండల పరిషత్‌లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు సమన్వయంతో సకాలంలో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ జడ్పి ప్రత్యేకాధికారి పీ.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండలోని జిల్లా పరిషత్ హాలులో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపిడివోలు సూపరిండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 58 అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1.30 కోట్ల



నిధులను కేటాయించినట్లు తెలిపారు. తాగునీరు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ మండల పరిషత్‌లకు అదనపు వనరులు సమకూర్చుకోవడానికి ఉన్న మార్గాలను ఆలోచించాలని అన్నారు. జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న భవనానికి మరమ్మత్తులు చేయించి సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్‌ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మండల జిల్లా పరిషత్తులలో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో పటు జిల్లా పరిషత్‌కు, మండలాలకు సంబంధిత సాధారణ నిధుల గురించిన వివరాలను, అధికారులు సిబ్బందికి సంబంధించిన వివరాలు, అధికారులు, సిబ్బందికి సంబందించిన వివరాలు, అధికారులు సిబ్బందికి సంబంధించిన జిపిఎఫ్ వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జడ్పీసీఈవో విద్యాలత, డిప్యూటి సీఈవో రవి, ఎంపిడివోలు సూపరిండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

# వివాదాల్లో భద్రకాళి ఆలయ ఈఓ

వరంగల్ వార్త

## ఈఓను బదిలీ చేయండి దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌కు రాష్ట్రీయ హిందూ పరిషత్ ఫిర్యాదు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఓరుగల్లు ప్రజల ఆరాధ్య దైవం కొలిచే భక్తులకు కొంగు బంగారం భద్రకాళి అమ్మవారు. అట్టి అమ్మవారి ఆలయంలో ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న శేషు భారతి అధికార దుర్వినియోగం పట్ల క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని ఈఓను బదిలీ చేయాలని కోరుతూ వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌కు రాష్ట్రీయ హిందూ పరిషత్ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది.

**వివరాల్లోకి వెళ్తే..**

భద్రకాళి దేవస్థానం లో భక్తులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం, భక్తులను దూషించడం పరిపాటిగా జరుగుతుందని ఇందులో ఉద్యోగులు, అర్చకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొబ్బరి కాయలు, పూలు అమ్మే టెండర్ దారుడు దేవాయలం నిర్ణయించిన రుసుం కంటే 200



శాతం అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ ఈవో ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులో పూర్కొన్నారు. అలాగే అత్యంత ప్రధానమైన అంశం భద్రకాళి అమ్మవారికి భక్తులు సారే రూపకంగా అందించే చీరల్లో అతి ఖరీదైనవి తక్కువ రేటు కోడ్ చేస్తూ బయట అధిక రేట్లకు అమ్ముకుంటున్నారని, వారి అనుకూలమైన వ్యక్తులకు లెక్కా పత్రం లేకుండా సమర్పిస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత చెప్పుల స్టాండ్ వద్ద దేవాలయ ఉద్యోగుల్లోని ఒక వ్యక్తి తన మనుషులను పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇవ్వని వారిని దూషిస్తూ, కొన్ని సందర్భాల్లో దౌర్జన్యాలకు పాల్పడ్డారని భక్తులకు ఇబ్బంది కరమైన వాతావరణం సృష్టిస్తున్నారని ఈ అంశాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆ



అధికారిపై , అలాగే అర్చకులు, ఉద్యోగులపైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఆడిటింగ్ విషయంలో ఇంకెన్ని లోపాలు జరుగుతున్నాయో గమనించాలని కోరారు. ఈ అక్రమాలపై ఈఓ దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వారికి అనుకూలం సహకారం అందిస్తున్నారని, ఈవో విధి నిర్వహణలో లోపాలు ఉన్నాయని వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకుని భద్రకాళి ఆలయం నుంచి మార్చ వలసిందిగా కోరారు. తగు విచారణ చేసి ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని, టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్రీయ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి నాగరాజు గౌడ్, ఎన్.రాజు, సూరం రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## గణేష్ మండపాల్లో నిత్యాన్నదానాలు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో గణేష్ మండపాల్లో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పోచమ్మ మైదాన్, కొత్తవాడ, వరంగల్ చౌరస్తా, డాల్ఫిన్ గల్లీ, లక్ష్మీపురం ఉత్సవ నిర్వాహకులతో పాటు ఎస్ఆర్ నగర్ (పేపర్ వెంకన్న గల్లీలో) శివపుత్ర గణేష్ అభివృద్ధి ఉత్సవ కమిటీ అసోసియేషన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిత్యాన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, వర్తక సంఘాలు, నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుమారుని జ్ఞాపకార్థం అన్నదానం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో కుమారుడి జ్ఞాపకార్థం తండ్రి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బోనగిరి హరిప్రసాద్ అని యువకుడు గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అతని తల్లిదండ్రులు బోనగిరి సారయ్య ఐలమ్మ దంపతులు కుమారుడి జ్ఞాపకార్థం అన్నదానం చేపట్టగా గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భుక్యా గోపాల్‌నాయక్ పాల్గొని ప్రారంభించారు. వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని, రమేష్, మాజీ ఉపసర్పంచ్ వీరన్ననాయక్, బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, బాదావత్ వీరునాయక్, బాదవత్ పెద్ద వీరు, ముత్యం భద్రయ్య, తేజావత్ శివకయాజ్, ఆకుల అశోక్, ఈర్ల శ్రీను, స్వామి, రవి, సురేష్, అశోక్, శివ, రవి, వీరు, పోటియా ఉత్సవ కమిటీ సభ్యులు అనిల్, శ్రీకాంత్, రాజు, భానుప్రసాద్, తినేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘం బలోపేతానికి కృషి చేయాలి



గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు, ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకొనేందుకు నిత్యం కృషి చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరు విధిగా కృషి చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల పరిధి పుల్లూరు జిల్లాపరిషత్ బాలుర పాఠశాల, ఎజెహెచ్ఎస్, కస్తూరిబా పాఠశాలలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సంఘం బలోపేతానికి సభ్యులుగా చేరాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విధిగా కృషి చేయాలని కోరారు. పూర్వతరగతి పాఠశాలలను యదివిధిగా నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న పాఠశాలలకు అధికమొత్తంలో నిధులు విడుదల చేసి బలోపేతానికి కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అక్రమాలను ఎదురించి బదిలీకి యుటిఎఫ్ కీలక పాత్రపోషించిందని పెర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు, హక్కుల పరిరక్షణకై యుటిఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని, సంఘంలో చేరి సంఘం మరింత బలోపేతానికి చేయుతనందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యద ర్శులు గుగులోత్ భద్రునాయక్, ఎస్.మం గయ్య, మండల అధ్యక్షులు మాచర్ల సుందర్ కుమార్, మండల కార్యదర్శి షేక్ షరీఫ్, కే.దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఎస్. వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన యాట విజయ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం మృతురాలి కుటుంబాన్ని స్నేహితులు పరామర్శించారు. 2003-2004లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు అందరు కలిసి చేయి చేయి కలిపి యాట శ్రీను సుమలతకు మనోధైర్యం కల్పించి మేము అండగా నిలుస్తామని తోటి మిత్రునికి భరోసా కల్పించారు. తోటి స్నేహితులు తమ గొప్పతనాన్ని చాటుకున్నారు. 19వేల రూపాయలు మిత్రుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ, నరేష్, రాజులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సేవలు మరువలేనివి

నెక్కొండ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో గ్రామీణ వైద్యుల సంఘం ఆర్ఎంపి డాక్టర్లు ఈ నెల 9 నుండి ఈరోజు వరకు వారి హాస్పిటల్‌లో విధులను బంద్ చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారికి సంఘీభావం తెలుపుతూ వాగంటి వెంకటయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) గ్రామీణ ప్రాంతాలలో వీరు సేవలు చాలా అవసరం. ప్రభుత్వ దవాఖానాలున్నప్పటికి నిత్యం ప్రజలలో ఉండి అనేక సంవత్సరాలుగా అనేక పేద కుటుంబాలకు ఆదర్శంగా సేవలు చేస్తున్నారు. అవసరమైతే ఇంటి వద్దకు కూడా పోయి సేవలందిస్తున్నారు. ప్రభుత్వ వీరిని గుర్తించాలి గత ప్రభుత్వంలో వీరికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీరిపై జరిగే దాడులను వెంటనే అరికట్టాలని, ప్రభుత్వం వీరితో మాట్లాడి వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## పల్లె ప్రగతి పనుల పరిశీలన

దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని చలపర్తి గ్రామంలో శానిటేషన్ పనులను డివిజన్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్ గురువారం పరిశీలించారు. ముందుగా గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. పూర్తి స్థాయిలో రికార్డులను రాయాలన్నారు. తడిచెత్త, పొడిచెత్తతో వర్మికంపోస్టు తయారు చేయాలని సూచించారు. రైతుల భూమిలో వర్మి కంపోస్టు చల్లుకుంటే సారవంతం పెరుగుతుందన్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామంలో నల్లా ఇంటి పన్నులు వంద శాతం వసూలు అయ్యే విధంగా చేయాలన్నారు. ఈ తనిఖీలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# జీపీల్లో ఓటర్ల తుది ముసాయిదా జాబితా ప్రదర్శించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



గ్రామపంచాయతీలో వార్డుల వారీగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల తుది జాబితాను ఈనెల 28వ తేదీన గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా గ్రామ పంచాయతీ ఓటర్ల తుది జాబితా రూపకల్పన, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి, సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలపై జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి మండలస్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 281గ్రామపంచాయతీ పరిధిలో 2576వార్డులు ఉన్నాయని, ఇందులో భాగంగా 2,02,981మంది పురుష ఓటర్లు ఉండగా 2,06,573మంది మహిళా ఓటర్లు కాగా, ఇతరులు నలుగురితో కలిసి మొత్తం 4,09,558మంది ఓటర్లు నమోదై ఉన్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాపై 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, 18వ తేదీన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని, 26వ తేదీలోపు మార్పులు చేర్పులు, తొలగింపులు చేపట్టి 28వ తేదీన తుది ఓటర్ల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధులు విజృంభించకుండా పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతీ గ్రామంలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపట్టి ఆశాలు, స్వయం సహాయక సంఘాల మహిళలకే డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్ తదితర విషజ్వరాల పట్ల అవగాహన కల్పించాలని, రోడ్లపై, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలని, దోమల లార్వ పెరగకుండా ఫాగింగ్ చేయాలని అధికారులకు సూచించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో సరిత, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ఈడీఎం గౌతమ్‌రెడ్డి, ఎంపీడీఓ, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక రోడ్డు పనులు ప్రారంభించిన వంశీధర్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామశివారులో గత సంవత్సరం కురిసిన వర్షానికి గ్రామ చెరువునుంచి వచ్చే మత్తడి వరదకు శ్మశాన వాటికకు వెళ్లే రోడ్డు తెగిపోవడంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, ఈవిషయమై రైతులు, ప్రజలు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకరాగా, శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి గాను రూ.70లక్షలు అంచనా ఉందని తెలిపారు. కాగా, బుధవారం సంబంధిత పంచాయతీ రాజ్‌శాఖ అధికారులతో మాట్లాడి రెండులక్షల అంచనాతో గ్రామ పంచాయతీ నిధులతో తాత్కాలిక రోడ్డు వేయాల్సిందిగా ఆదేశాలు జారీచేయడంతో గురువారం నెల్లుట్ల గ్రామ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పనులను స్థానిక కాంగ్రెస్‌పార్టీ నేత, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్‌కుమార్, చిట్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి దామెర నాగరాజు, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, కొయ్యడ రామలింగం, దామెర ప్రభాకర్, మాజీ వార్డుసభ్యులు దామెర బుచ్చమ్మ, ఓరుగంటి రాజు, గొరిగెరాజు, అనిల్, దామెర నవీన్, కడారి శ్రీను, పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రదర్శించాలి

పాలకుర్తి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జీపీ కార్యదర్శుల సమావేశంలో ఎంపీడీవో రాములు పాల్గొని ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామాలలోని వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రదర్శన సవరణ, ఫిర్యాదుల స్వీకరణ, పూర్తి జాబితా ప్రదర్శించేలా తేదీల వారీగా నోటిఫికేషన్ జారీ చేశారు. 13న ఆయా జీపీ కార్యదర్శులు వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రదర్శన, 18న జిల్లాస్థాయిలో జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలతో సమావేశం, 19న మండలస్థాయిలో సమావేశం, గ్రామాల్లో ఓటరుజాబితా ప్రదర్శనపై వచ్చిన ఫిర్యాదులు, సవరణ, ఈనెల 14నుంచి21వరకు స్వీకరణ, 26లోపు సవరణలపై జిల్లా పంచాయతీ అధికారి సవరణ, 28న పూర్తయిన ఓటరు జాబితా ను జీపీ కార్యాలయల్లో కార్యదర్శులు ప్రదర్శించాలని ఎంపీడీవోరాములు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



## కేంద్రం వరద నష్టాన్ని అందించాలని కలెక్టరేట్ ముందు సీపీఐ ధర్నా

జనగామ టౌన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



తెలంగాణ వచ్చిన వరద బీభత్సం వలన కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా స్వీకరించి జరిగిన అపార నష్టాన్ని కేంద్ర జాతీయ విపత్తుగా గుర్తించి తక్షణమే పదివేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు గురువారం పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నాలో మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో వరద బీభత్సంతో చాలా పెద్దఎత్తున ఆస్తినష్టం జరిగిందని, మనుషులతోపాటు, వేలాది పశువులు కూడా కొట్టుకపోయాయని, అనేక రోడ్లు తెగిపోయాయని, చెరువులు, కుంటలు తెగి లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా స్వీకరించి జరిగిన అపార నష్టాన్ని కేంద్ర జాతీయ విపత్తుగా గుర్తించి తక్షణమే పదివేల కోట్ల రూపాయలు విడుదల చేసి ఆదుకోవాలని జనగామ జిల్లా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. కార్యక్రమంలో పాతూరు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్దన్, పట్టణకార్యదర్శి చొప్పరి సోమయ్య, రావుల సదానందం, పాతూరి ప్రశాంత్, చింత కింది అరుణ, మోటె శ్రీశైలం, సఖి, యాకూబ్, మల్లేశం, ఐలయ్య, రాజు, వీరస్వామి, నగేష్, నాగరాజు పాల్గొన్నారు.

## పోచన్నపేట గ్రామపంచాయతీ ద్వారా ఆర్థికసాయం

బచ్చన్నపేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



మండలంలోని పోచన్నపేట గ్రామపంచాయతీలో సఫాయి కార్మికుడిగా పనిచేస్తున్న పడిగం ఆగయ్య విధి నిర్వహణలో జీపీలో మృతిచెందారు. ఈసందర్భంగా ఆయన అంత్యక్రియలకు గాను బంధువులకు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. మృతుడికి భార్యా పిల్లలు లేకపోవడంతో బంధువులు, నాయకులు, గ్రామస్తులు కలిసి ఆర్థికసాయంతో అంత్యక్రియలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు మంజుల, మాజీ ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య, కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అకి రెడ్డి శ్రీధర్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, పలుపార్టీల నాయకులు, గ్రామస్తులు ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ధరణి దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ధరణి కి సంబంధించిన ఏ ఒక్క దరఖాస్తును కూడా పెండింగ్‌లో ఉంచవద్దని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా ఆర్డీవో, తహసీల్దార్‌లను ఆదేశించారు. గురువారం ధరణి, ఎల్ఆర్ఎస్, మీసేవ తదితర అంశాల మీద కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తోకలిసి ఆర్డీవో, తహీసల్దార్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి దరఖాస్తులను జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. అదేవిధంగా దరఖాస్తులకు సంబంధించిన నివేదికలు స్పష్టంగా ఉండాలని, సరైన డాక్యుమెంట్‌లను పెట్టి పంపించాలని కలెక్టర్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో మరింత పురోగతి ఉండాలని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షించాని, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని రేషన్‌షాపులను ప్రతీ మంగళవారం తహసీల్దార్‌లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, డిప్యూటీ తహసీల్దార్‌లు తప్పకుండా విజిట్ చేసి ఆర్డీవోలకు రిపోర్టు పంపించాలన్నారు. మీసేవ పెండింగ్‌లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, ఆయా మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## మహాగణపతి హోమంలో అధికారుల ప్రత్యేకపూజలు

జనగామ టౌన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని 14వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో యువసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గురువారం మహాగణపతి హోమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు యువసేన యూత్ కమిటీ సభ్యులు అన్నం సత్యపాల్ తెలిపారు. ఈసందర్భంగా జరిగిన మహాగణపతి హోమం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి, డిప్యూటీ కలెక్టర్ వి.సుహాసిని, ఆర్డీవో కొమురయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డు పెద్దలు, యూత్ కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తోపాటు ఇతర అధికారులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వార్డుపెద్దలు వడ్డాలపు రాజేందర్, మాధవ్‌కుమార్, అన్నం వాసు, రాము, రాజు,జగదీష్, కృష్ణ, వినయ్, పెద్దిరాజు, సందీప్, హరీష్, క్రాంతి, మహేష్, శ్రావణ్, హరీష్, సందీప్, విశాల్, నరేష్, తరుణ్, దీపక్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

నర్సంపేట, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)

మున్సిపాలిటీ కార్మికులకు పనిచేస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగిన కార్మికులకు ఉద్యోగ భద్రత, ఆర్థిక సహాయం చేయాలని అందుకు మున్సిపాలిటీలో తీర్మాణం చేయించావాలని, మున్సిపాలిటీ కార్మికుల(సిఐటియు) ఆధ్వర్యంఓల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వనతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నర్సంపేట మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు వారి వృత్తి కార్యకలాపాలలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. పగలు రాత్రి సమయాలలో పనిచేస్తున్న సందర్భాలలో కార్మికులకు



అనుకోకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. నెలసరి జీతం మీదనే ఆధారపడే వారి కుటుంబాలు మెరుగైన వైద్యం అందించుకోవడానికి కూడా కార్మికుల దగ్గర ఆర్థిక స్తోమత లేదని, ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు ఉద్యోగ భద్రత గాని, ఆర్థిక అవసరాలకు కానీ మున్సిపాలిటీ నుండి సహకారం లేనటువంటి పరిస్థితి ఉందన్నారు. ఈ తరుణంలో కార్మికులు అప్పులు చేసి హాస్పిటల్‌కి వెళ్లి వైద్యం చేయించుకుంటున్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం స్పందించి వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలపాక యశోద, హన్మకొండ, మాదాసి కొమురయ్య, గొర్రె సాంబయ్య, మైసి గోపి, గణిపాక బాబు, జెట్టి రాములు, బుర్రి ఉమా, హర్షం, ఉపేంద్ర, ఇల్లందుల ఎల్లమ్మ, తాండ్ర సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మాదకద్రవ్యాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలి

నర్సంపేట, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)



తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో గురువారం నర్సంపేటలో యువకులకు,విద్యార్థులకు మాదకద్రవ్యాల వంటి మత్తు పదార్థాల జోలికి పోవద్దని,ఆటపాటల ద్వారా వివరించారు.దేశ భవిష్యత్తుకు పునరాదాళ్లయినటువంటి యువకులంతా కూడా విద్యార్థులంతా కూడా సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలే గాని నిషేధితమైన పదార్థాలను సేవించి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు.కోటి ఆశలతో కళాశాలకు పంపించే తల్లిదండ్రులు కన్న కలలను సాధించి చూపాలని ఈ దేశాన్ని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిచే విధంగా యువత సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాకారులు తాళ్ల సునీల్ యోజన, పదిదం రాజేందర్, బరిగల రవీందర్, శ్రావణ్, అవినాష్, సురేందర్, రాజు, నవీన్, రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వరద సహాయ నిధిని వెంటనే విడుదల చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)



కేంద్ర ప్రభుత్వ వరద సహాయ నిధి 10వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని,పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 30వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు.గురువారం నర్సంపేట సిపిఐ మండల సమితి సమావేశం పిట్టల సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పంజాల రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా కురిసిన వర్షాల వల్ల చెరువులు కుంటలు తెగి వాగులు ఉప్పొంగి వరద ఉధృతి విపరీతంగా పెరగడం వల్ల రైతులు ప్రజలు అనేక విధాలుగా నష్టపోయారని జన జీవన స్తంభించిపోయి రవాణా రాకపోకలు రైతు బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయి కార్లు కొట్టుకుపోయి ప్రాణం నష్టం వాటిల్లిందని ఇల్లు కూలిపోయాయని పంట పొలాల్లో ఇసుక దెబ్బలు పేరుకుపోయి రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని కేంద్ర ప్రభుత్వం వెంటనే వరద సహాయ నిధికి వెయ్యి కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రజలను అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని వరద సహాయ చర్యలు చేపట్టే అంతవరకు సిపిఐ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, మడల కార్యదర్శి గడ్డం యాకయ్య, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, నాయకులు గడ్డం నాగరాజు, బాధలోబోయిన యాదగిరి, చెట్టె మమత, సింగారపు శైలజ, హంస మంజుల, ఐత శ్రీకళ, గుంటి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కోపాకుల చెరువును సందర్శించిన అధికారులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)

చెన్నారావుపేట గ్రామంలోని కోపాకుల చెరువును మండల స్థాయి అధికారులు గురువారం సందర్శించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, ఎస్ఐ రాజేష్‌రెడ్డిలు చెరువు కట్ట వద్దకు చేరుకున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా తగిన ఏర్పాట్లు చేయాలని వారు చర్చించారు. నిమజ్జనం రోజు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. అందరి సమన్వయంతో నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వీరి వెంట రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రషీద్, పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.



## ట్రాన్స్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

నర్సంపేట, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)



స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం క్యాంపు కార్యాలయంలో ట్రాన్స్‌కో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ మీటర్లు లేని వారికి బీపీఎల్(తెల్లరేషన్) కార్డు ఉన్న వారికి రూ.938 తీసుకొని మీటర్లు ఇవ్వాలన్నారు. గృహ జ్యోతి పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలన్నిరు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు సంబంధించిన సమస్యలు గుర్తించాలన్నారు. ఓవర్ లోడ్ ట్రాన్స్ ఫార్మర్లకు కొత్త ట్రాన్స్ ఫార్మర్లు నిర్మించడం లూజు లైన్లను సరిచేయడం, పోల్స్ వేయడం, కరెంటు వైరు దూరంగా ఉన్న ఇండ్లకు ప్రత్యేక లైన్ వేయడం, పైన ఉన్న లైన్లను తొలగించడం లాంటి అంశాలను చర్చించారు. వర్షాకాలం సీజన్‌లో ట్రాన్స్‌కో అధికారులు అప్రమత్తంగా ఉండి. ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ అదించాలన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ పలువురు నాయకులు, ట్రాన్స్‌కో డీఈ ఆర్.శ్రీధర్, నర్సంపేట ఏడీఈ పి.లక్ష్మణ్, నెక్కొండ ఏఈ మల్లేషం, పట్టణ ఏఈ పి.శ్రీధర్, గిర్నిబావి ఏఈ పి.రామకృష్ణ, నల్లబెల్లి, దుగ్గొండి, నెక్కొండ ఏఇలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నెక్కొండ, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)



నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి హాజరై మహిళలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంగా దీక్షకుంట్ల మహిళా సంఘాలు ముందుండాలని సూచించారు. అదేవిధంగా వీవోల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు ఐదు లక్షల చెక్కుల పంపిణీ చేశారు. అలాగే మహిళా సంఘాలకు ట్యూట్ బ్యాగులను అందించారు. ఈ కారనక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీ రవీందర్, వీవోఏ యాకాంబరం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవములు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, దీక్షకుంట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు కుమారస్వామి, నాయకులు పలి నవీన్, రాంబాబు, కిరణ్, కొండాల్‌రెడ్డి, జక్కుల రాజు, గ్రామైక్య సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యులపై ఎన్ఎంసి దాడులు నిలిపి వేయాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)



గత నాలుగు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో ప్రథమ చికిత్స సేవలను అందిస్తున్న ఆర్ఎంపి, పీఎంపి వైద్యులపై ఎన్ఎంసి, టిజిఎంసి ఆయా జిల్లా వైద్యాధికారులు, టాస్కఫోర్సు అధికారులు చేస్తున్న దాడులు నిలిపి వేసి వైద్యులకు తగు శిక్షణ ఇవ్వాలని కోరుతూ నల్లబెల్లి మండల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ముప్పు కృష్ణకు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షుడు ఊట్కూరి చక్రపాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డివిజన్ అధ్యక్షుడు స్వామినాథ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సేవ నందించిన ఆర్ఎంపి, పీఎంపీ వైద్యులను షబాష్ అన్న అధికారులు ప్రజలకు ప్రస్తుతం మా సేవలు వద్దని మాపై దాడులు నిర్వహిస్తున్న అధికారులకు తెలిసేలా ప్రజలు సహకరించాలని, ఆయన కోరారు. ఎన్ఎంసి, టీజీఎంసి, జిల్లా వైద్యాధికారి దాడులను జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నిలిపి వేసి ఆర్ఎంపి వైద్యులపై పెట్టిన అక్రమ కేసులను, భయభ్రాంతులకు గురిచేసే పరిణామాలను నిలిపి వేయాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ దాడులపై చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమకు న్యాయం జరిగేలా చూడటంతో పాటు ప్రత్యేక శిక్షణ ఇప్పించి వైద్య సేవల కోసం ఆర్ఎంపి వైద్యులను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్ఎంపి పీఎంపీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ మనందరి బాధ్యత

నల్లబెల్లి, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)

తల్లిదండ్రులతో పాటు చిన్నారి బాలల సంరక్షణ మనందరి బాధ్యతని అంగన్వాడీ టీచర్లు పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో పోషక మాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలబాలికలకు పౌష్టికాహారం అందించడం వారి ఎదుగుదలకు దోహదన పడటం మనందరి బాధ్యతని పౌష్టికాహారంపై తల్లులకు, అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, రమాదేవి, శరణ్య, ఆశాలు గుండాల రమ, ఆయాలు లక్ష్మీ, సులోచన, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీజేపీ నాయకులు

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త

భారతదేశపు కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్‌రెడ్డి మాట్లాడుతూ అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్‌గాంధీ దేశ ప్రతిష్టలను ప్రజాస్వామ్యం పట్ల, భారతదేశ ప్రజలను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. దేశంపై అక్కసుతో విషం చిమ్ముతున్నారని, రిజర్వేషన్ల రద్దుకు తెరలేపుతున్నారని, భారతదేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ సమావేశం కావటం దుర్మార్గమని అన్నారు. నాటు నెహ్రూ తర్వాత



ఇందిరాగాంధీ, ఇప్పుడు రాహుల్‌గాంధీ ఎస్సీ, ఎస్టీ, బీసీల సామాజిక న్యాయంకు తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో ఉన్న రాహుల్ ఇటువంటి వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం ద్వారా కాంగ్రెస్ రిజర్వేషన్ వైఖరి బడటపడిందని అన్నారు. బీజేపీ ఉన్నంతవరకు రిజర్వేషన్‌లు రద్దు చేయటం జరగదని, దేశభద్రత విషయంలో ఎవరైనా చెలగాటమా డటాన్ని అనుమతించదని అన్నారు. రాష్ట్ర, జిల్లా నాయకులు బట్టు రవి, లింగంపల్లి ప్రసాద్‌రావు, పొలసాని తిరుపతిరావు, దొంగల రాజేందర్, కంబాల రాజయ్య, ఎండి గాలిఫ్, ఉనుకొండ రామక్రిషన, మందల రఘునాద్‌రెడ్డి, భాస్కర్‌రావు, మాచనవేని రవీందర్, నవీన్‌రావు, నాంపల్లి కుమార్, రెంటాల విప్లవకుమార్, జంజర్ల సురేష్, కరివేద మనోహర్‌రెడ్డి, పట్టెం తిరుపతిరెడ్డి, ఎర్ర రాఖేష్‌రెడ్డి, దేవరకొండ వెంకటేష్, మణికుమార్, పాల్గొన్నారు.

## యూనియన్ బలోపేతంకు సహకరించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త



కాంగ్రెస్ అనుబంద కార్మిక సంఘం ఐఎన్‌టియుసి బలోపేతంకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గనికి చెందిన ఏఐటియుసి నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌ఎ గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో ఐఎన్‌టియుసిలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్‌మెంట్‌లలో ఐఎన్‌టియుసి కార్మిక సంఘంను పటిష్టంగా తయారు చేయాలని, ఇందుకోసం ప్రతి నాయకుడు కష్టపడి పనిచేసి కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంకు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య అద్యక్షత వహించగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్యాస్ స్టవ్ పేలి మహిళకు గాయాలు

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్డు పక్కన కంకులు అమ్ముతున్న కాశీంపల్లి గ్రామానికి చెందిన జోరు లక్ష్మి గ్యాస్ స్టవ్ పేలిన సంఘటనలో తీవ్రంగా గాయపడింది. గురువారం కంకులు అమ్ముతున్న క్రమంలో పక్కన ఉడకపెట్టిన కంకుల బండికి చెందిన వేడి నీళ్ల గ్యాస్ స్టవ్ ఒక్కరిసారిగా పేలటంతో వేడి నీరు వచ్చి పక్కన ఉన్న జోరు లక్ష్మిపై పడ్డాయి. దీంతో ఆమే రెండు కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే గాయపడిన లక్ష్మిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నది.

## డీఏలు విడుదల చేసి పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త



ఉపాద్యాయ ఉద్యోగులకు రావల్సిన పెండింగ్ డీఏలు, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్దరించాలని డీటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం డిటిఎఫ్ భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ ఆధ్వర్యంలో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఉపాద్యాయులు గత కొంత కాలంగా పెండింగ్ డీఏల కోసం ఎదురుచూస్తున్నారని, గత ప్రభుత్వం మాదిరిగా ఇబ్బందులు పడకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ వీరన్న, దేవదాసు, అశోక్, జయప్రకాష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌శర్మ ఆధ్వర్యంలో అన్న ప్రసాదన వితరణ

కాళేశ్వరం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొండ్రావాడలోని గణనాధుని వద్ద మహదేవపూర్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిపారు. ముందుగా గణనాధునికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనీయర్ నాయకులు షేక్ హైదర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, యూత్ నాయకులు నిట్టూరి నగేష్, అమృతపు సారయ్య, లేతకరి రవి, కొండ్ర రాజశేఖర్ గౌడ్, తూనిరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి కే రాజ్‌కుమార్**

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రంలో కురిసిన తుఫాన్ వరద బాధితులను ఆదుకోవాలని సీపీఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు గురువారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కే రాజ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన వరద నష్టంను అంచనా వేసి బాధిత కుటుంబాలకు తక్షణ




సహాయం అందజేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వరదల వల్ల నష్ట పోయిన వారికి ఎలాంటి నష్టపరిహారంను ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా తుఫాన్ వల్ల నష్టపోయిన ఈ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల సీపీఐ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్, జిల్లా సమితి నాయకులు క్యాతరాజు సతీష్, మాతంగి రాంచందర్, నూకల చంద్రమౌళి, నేరేళ్ల జోసఫ్, పీక రవి, తిరుపతి, గోలి లావణ్య, వనిత, సంధ్య, స్వప్న, రజిత సుమారు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంఘమిత్రలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త



ఆరోగ్యకర జీవనాన్ని గడపాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగూరి హరిక్రిష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని కాలేజి కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అధ్యక్షతన ప్రిన్సిపాల్ హరికృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణంను పరిరక్షించుకోవటం కోసం తప్పనిసరిగా మొక్కలను నాటాలన్నారు. విద్యార్థులు తమ పుట్టినరోజు ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ ఆనంద్, లెక్చరర్స్ మొగిలి, ప్రవీణ్, నరేందర్, రాజు, రవీందర్, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సభ్యులకు ఘనసన్మానం

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త

సివిల్ సబ్ ఇన్స్‌పెక్టర్, ఏఆర్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా శిక్షణ పూర్తి చేసుకొని నియామక పత్రములు అందకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యులు వైనాల రాజన్, బైరిశెట్టి అశోక్‌లను జిల్లా సంఘం అద్యక్షులు బేతోజు మురళీకృష్ణ ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. చిన్న వయస్సులో కుటుంబాన్ని వదిలి దేశ రక్షణ కోసం భారత సైన్యంలో చేరి 17 సంవత్సరాలు నిరంతర సేవ చేసి పదవి విరమణ పొందిన అనంతరం మరల రాష్ట్ర ప్రజలకు పోలీస్ శాఖలో చేరిన మాజీ సైనికులు అభినందనీయులని అన్నారు. వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు సత్యనారాయణస్వామి, ఉపాద్యక్షులు అభిషేక్ గుప్తా, ప్రధాన కార్యదర్శి దుబాసి సాగర్, జాయింట్ సెక్రటరీ రవికుమార్, కోశాధికారి లక్ష్మణ్‌రెడ్డి, గవ్వరపు సురేష్, గుర్రం సతీష్‌లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## శాసనమండలి ప్రతిపక్ష నేతగా సిరికొండ

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారి ఎంపిక అయ్యారు. బిఆర్‌ఎస్ అధినేత కేసిఆర్ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా సిరికొండ మదుసూదనాచారిని ఎంపిక చేయాలని ఇటీవల శాసనమండలి చైర్మన్‌ను కోరగా సానుకూలంగా స్పందించి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతిగా, ఎంఎల్‌సిగా ఉన్న సిరికొండ మదుసూదనాచారి శాసనమండలి ప్రతిపక్ష నేతగా ఎంపిక కావటం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త

సింగరేణిలో గనులో పనిచేసి రిటైర్మెంట్ అయిన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గోదావరిలోయ కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. సర్వీస్ పూర్తి చేసి కిరాయి ఇండ్లలో ఉంటూ కనీసం కిరాయిలు సైతం చెల్లించలేని స్థితిలో రిటైర్డ్ కార్మికులు ఉన్నారని, వారి ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగాలేదన్నారు. కనీస పెన్షన్ పొందుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి 250 గజాల నివేశన స్థలం కేటాయించాలని, సింగరేణిలో ఏళ్లతరబడి పనిచేసిన వారికి కనీస గుర్తింపు ఇవ్వాలని ఇందుకు కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధుల చొరవ చూపాలని కోరారు.

# వరద బాధితులను ఆదుకోవాలి

**-కలెక్టర్‌కు వినతిపత్రం**

**అందజేసిన సిపిఐ నేతలు**

*మహబూబాబాద్, సెప్టెంబర్12, (ప్రభాతవార్త):* ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షానికి ప్రజలకు తీవ్రంగా ఆస్తి నష్టం సంభవించిందని వెంటనే కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి కోరారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల సంభవించిన అతివృష్టిని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్రప్రభుత్వం రూ.10వేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు తెగిపోవడం వలన రైతులకు తీవ్ర పంటనష్టం వాటిల్లిందని తద్వారా వారి జీవన మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్రప్రభుత్వం ప్రతి ఒక్క బాధితున్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజయ్‌సారథి, శ్రీను, సుధాకర్‌రెడ్డి, రేషపల్లి నవీన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బదిలీ అయిన ఉద్యోగులు వెంటనే విధుల్లో చేరాలి

*మహబూబాబాద్, సెప్టెంబర్12, (ప్రభాతవార్త)*




జిల్లాకేంద్రంలోని గిరిజన సంక్షేమశాఖ జిల్లా కార్యాలయంలో ఇటీవల జనరల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీ అయిన ఉద్యోగులు తక్షణమే విధుల్లో చేరాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులు గత నెల క్రితం బదిలీ కాగా అక్రమాలకు అలవాటు పడ్డ వారు బదిలీ అయిన ప్రదేశానికి వెళ్లడం లేదని కలెక్టర్ చొరవ తీసుకొని వారు ట్రాన్స్‌ఫర్ అయిన ప్రదేశాలకు పంపాలని కోరినట్లు తెలిపారు.

# తాకట్టుపెట్టే విధానాన్ని కార్మికులు తిప్పికొట్టాలి

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న**

*మరిపెడ, సెప్టెంబర్12, (ప్రభాతవార్త):*



తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడే సంక్షేమ బోర్డును బీమా రంగాలకు తాకట్టు పెట్టాలని కేంద్రప్రభుత్వం యోచిస్తుందని కార్మికులు దానిని ప్రజా పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జరిగిన సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్యతో కలిసి మాట్లాడుతూ 1996లో భవన నిర్మాణ కార్మిక చట్టం సెక్షన్ 18కింద ఉన్న భవన నిర్మాణ కార్మిక బోర్డును కేంద్రప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. 2014లో నాటి సిఎం కేసీఆర్ దాన్ని వెల్ఫేర్ బోర్డుగా మార్చి నిధులను దారిమళ్లించారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 10నుండి 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికి ప్రభుత్వాలు దిగిరాకపోతే ఈ నెల 23న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తలపెట్టి కార్మిక సంక్షేమ భవనాన్ని ముట్టడిస్తామన్నారు. కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రజా పోరాటాల్లో భాగం కావాలన్నారు. అనంతరం బిసిడబ్ల్యూఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడిసె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కోటపాటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా కోటపాటి సందీప్, కోశాధికారులుగా బూర్గుల ఉపేందర్, సహాయ కార్యదర్శిగా దాట్ల సైదులు, గౌరవ అధ్యక్షులుగా సైదులు, సలహాదారుగా మౌలానా, సభ్యులుగా లక్ష్మయ్య, రవి, గోపి, వెంకన్నలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# గణేష్ నిమజ్జనంకు పకడ్బందీ చర్యలు

**-సీసీ కెమెరాల పర్యవేక్షణలో శోభాయాత్ర**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్, సెప్టెంబర్12, (ప్రభాతవార్త):*



గణపతి నిమజ్జనంకు పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భక్తులు 1706గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో గణేష్ శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులు దృష్ట్యా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం నిర్వహించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, శోభాయాత్ర వెళ్లే మార్గంలో ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి అవాంతరాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనం సందర్భంగా డిజెలు, బాణాసంచా వంటివి ఉపయోగించరాదన్నారు. చట్టాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని చట్టానికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, భక్తులు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు.

# కరెంట్ మీటర్ల మంజూరి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**

*మహబూబాబాద్, సెప్టెంబర్12, (ప్రభాతవార్త):* రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పేదల ఇండ్లకు మీటర్ల మంజూరి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. గురువారం జిల్లా విద్యుత్‌శాఖ ఎస్‌ఈని కలసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపల్ అధికారులు నిబంధనల పేరిట విద్యుత్ మీటర్లు మంజూరి చేయుటకు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తక్షణమే ఇంటి నెంబర్లతో సంబంధం లేకుండా లబ్ధిదారుల నుండి అఫిడవిట్లు స్వీకరించి విద్యుత్ మీటర్లు మంజూరి చేయాలని కోరారు. ప్రజల ఆమోదయోగ్యంగా ఉండేవిధంగా నిబంధనలను సడలించి ఈ నెల 15న స్కీం గడువు ముగియనున్నందున తక్షణమే లబ్ధిదారులను గుర్తించి మీటర్లు అందించే కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, బిఆర్‌ఎస్ నాయకులు రవికుమార్, తేళ్ల శ్రీనివాస్, మార్నేని కిరణ్ తదితరులు ఉన్నారు.



## మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# రాష్ట్రస్థాయి పోటీలకు పర్వతగిరి పాఠశాల విద్యార్థి ఎంపిక

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్12, (ప్రభాతవార్త)*



రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు పర్వతగిరి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన బానోత్ గణేష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు తెలిపారు. ఈ నెల 14 నుండి 16వరకు నిర్మల్ జిల్లాకేంద్రంలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుతో పాటు అమ్మ ఆదర్శపాఠశాల అధ్యక్షులు మందుల పద్మ, ఉపాధ్యాయులు రవి, రవికుమార్, ప్రేమ్‌కుమార్, ఉమారాణి, కృష్ణ, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, శ్రీలత, బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సంజీవరావు, ప్రభాకర్‌లు విద్యార్థి గణేష్‌తోపాటు వ్యాయామ ఉపాధ్యాయుడు అవ్వారి శ్రీనివాస్‌ను అభినందించారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్12, (ప్రభాతవార్త):*



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన వరద బాధితులకు సిపిఎం అనుబంధ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పెరుమాండ్ల జగన్నాధం భవన్‌లో తొమ్మిది రకాల నిత్యవసర సరకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు స్థానిక బంధంచెరువు వద్ద నీటి ప్రవాహానికి చిరువ్యాపారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పది రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడంలేదన్నారు. నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడే సిఐటియు నిత్యవసర సరుకుల పంపిణీ నిర్ణయం హర్షించదగ్గ విషయం అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నష్టపోయిన బాధిత కుటుంబాలకు రూ.50వేల నష్టపరిహారాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, నాగన్న, తోట శ్రీనివాస్, పాపారావు, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులను ఆదుకోవాలి

**-మత్స్యకార్మికుల జిల్లా కార్యదర్శి ధనుంజయ**

*మరిపెడ, సెప్టెంబర్12, (ప్రభాతవార్త)* గత వారం రోజుల క్రితం కురిసిన అతి భారీ వర్షాలకు నష్టపోయిన మత్స్యకార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల ధనుంజయ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతివృష్టితో తీవ్రంగా నష్టపోయిన మత్స్యకార్మికుల సంపదను కాపాడాలన్నారు. భారీ వర్షాలకు చెరువులు, కుంటలకు గండ్లు పడ్డాయని వాటిని త్వరిత గతిన పూడ్చాలన్నారు. వర్షాలకు చేపపిల్లలు వరదలకు కొట్టుకపోయాయని దీంతో మత్స్యకార్మికులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్రప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గంగనబోయిన రమేష్, నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీను, నాగరాజు, మల్లేశం, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపుల్లో ఆర్‌డిటి కిట్లు అందుబాటులో ఉంచుకోవాలి

**-ఆశాడే లో పాల్గొన్న డాక్టర్ శ్రీధర్‌రెడ్డి**

*మహబూబాబాద్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:*



గ్రామాల్లో ఇంటింటి సర్వే చేస్తూ మెడికల్ క్యాంపులు నిర్వహించే సమయంలో మలేరియా, డెంగ్యూ ఆర్‌డిటి కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని డాక్టర్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆశాడే సందర్భంగా పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు మండలంలోని కంబాలపల్లి పిహెచ్‌సిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటి సర్వేలో భాగంగా ఎవరికైనా సీరియస్‌గా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎల్లవేళలా వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. అలాగే ప్రతి గర్భిణీ స్త్రీని మొదటి రెండు చెకప్‌లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, రెండు, మూడు చెకప్‌లకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. వారందరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరి చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఈ నెల 30వరకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ విజయ్‌కుమార్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన రామకృష్ణ, సిహెచ్‌వో మేరి, హెచ్‌ఈవో నరేష్, సూపర్‌వైజర్లు చక్రి, పుష్పలీల, పిడిఎంఒలు, ఎంఎల్‌హెచ్‌పిలు, సిస్టర్‌లు, ఆశాలు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

*నెల్లికుదురు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన వర్షాలకు గురైన వరద బాధితులను, పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగయ్య, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు గోకనపల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరద బాధిత సమస్యలపై ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ క్రమంలో దళిత కాలనీ బాధితులతో రంగయ్య మాట్లాడిన నేపథ్యంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ క్యాబినేట్ మంత్రులు చెప్పిన మాటలకు ఆచణకు పొంతనలేకుండా పోయిందని విమర్శించారు. పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకి రూ.30వేలు, వాణిజ్య పంటలకు రూ.50వేలు పరిహారం అందించాలని, తెగిన చెరువులను యుద్ధప్రతిపాదికన పనులు చేపట్టి రెండోపంటకు నీరందేలా కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి చంద్రన్న, సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బండపల్లి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సేవలాల్‌సేన

*కురవి, సెప్టెంబర్12, ప్రభాతవార్త:*

మండలంలోని రాజోలు గ్రామ బాలుతండాకు చెందిన సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా నాయకులు, రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు మాలోతు ఆలానాయక్ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న సేవాలాల్ సేన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయి వారి కుమారుడు సేవాలాల్ సేన నాయకులు సురేష్‌ను కలసి పరామర్శించారు. అధైర్యపడొద్దని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట లక్ష్మి, దేవి, శంకర్ తదితరులు ఉన్నారు.

## గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*తొర్రూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ జగదీష్ తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయా మండలాల గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనంలో అల్లర్లు చోటు చేసుకుంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాత్రి పూట మండపాల వద్ద యువకులు ఉండాలని, విద్యుత్ కనెక్షన్లు, దీపాల వెలిగింపు సమయంలో అప్రత్తం అవసరమని అన్నారు. నిమజ్జన సమయంలో క్రమశిక్షణ పాటించాలని, పోలీసులకు సహకరించాలని సూచించారు. భక్తి భావనతో నిమజ్జనం పూర్తి కావాలని ఆకాంక్షించారు. డీజేల వినియోగంతో శబ్ద కాలుష్యం ఏర్పడుతుందని, పలు సందర్భాల్లో ప్రాణాలు సైతం కోల్పోయారని తెలిపారు. నిమజ్జనంలో ఎక్కడైనా చిన్నపాటి ఘటన తలెత్తినా ప్రజలు, పెద్దలు, పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జనం రోజు నిర్ణీత సమయం వరకూ డీజేలు ఉంటాయని తెలిపారు. నిమజ్జనం విగ్రహాలను తరలించే సమయంలో వాహనాలను ఒకే చోట ఎక్కువ సేపు నిలపకుండా త్వరత్వరగా నిమజ్జన ఘాట్‌కు చేరే విధంగా చూడాలన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసే చెరువుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏర్పాట్లు పూర్తికి సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్, ఎస్సైలు ఉపేందర్, క్రాంతి కిరణ్, పిల్లల రాజు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమపూజను విజయవంతం చేయాలి

*మరిపెడ, సెప్టెంబర్12, ప్రభాతవార్త*



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్ ఎస్ ప్లాజా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించే కుంకుమ పూజలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవకమిటీ బాధ్యులు తెలిపారు. ఆరోజు సాయంత్రం 6గంటలకు క్లాసికల్‌డాన్స్, జానపద నృత్యాల పోటీలు ఉంటాయని అందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 3116తో పాటు షీల్డ్, రెండవ బహుమతి 2116 షీల్డ్, తృతీయ బహుమతి 1116షీల్డ్ బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ఉత్సవ కమిటీ సభ్యులు రేసు సత్తిరెడ్డి సెల్:9948456873, వెంకన్న సెల్:9949610481 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 18న నిమజ్జన కార్యక్రమం ఉంటుందని ఉదయం లడ్డుతో పాటు అలంకరణ వస్తువులు వేలంపాట వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల భక్తులు ఈ పుణ్యకార్యంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆర్ఎస్ ప్లాజా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి

*తొర్రూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి చేస్తున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ గుండాల మురళీధర్ తెలిపారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా డే సందర్భంగా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ తరఫున అప్రమత్తంగా ఉండి చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలు సైతం ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ఎవరికి వారు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేసేలా పంచాయతీలు కార్యదర్శులు చొరవ తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఎక్కడా నిర్లక్ష్యం ఉండబోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జ్యోతిత, ప్రియాంక, మానస, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గీతా కార్మికునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత

*దంతాలపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు బింగి యాకయ్య గత సంవత్సరం తాటి చెట్టుపై నుండి కిందపడి తీవ్రంగా గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎంపి మాలోతు కవిత సిఎంఆర్ఎఫ్‌కు ధరఖాస్తు చేయించి రూ.37వేల 5వందలను మంజూరి చేయించిన చెక్కును గురువారం చెక్కును కవిత చేతుల మీదుగా అందచేశారు. బిఆర్ఎస్ నాయకులు భూక్య బాలాజీ, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, బైరు కొంరయ్య, ఒడపల్లి కొండయ్య, బొబ్బల ముత్తయ్య, మద్దెల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆయుర్వేద వైద్యశాల భవనం ప్రారంభోత్సవం

*తొర్రూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

నేడు ఆయుష్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆయుర్వేద వైద్యశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయుర్వేద వైద్యశాల అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ ప్రమీల దేవి హాజరవుతారని తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ కావున అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పరిసరాలను పరిశుభ్రత పాటించాలి

*దంతాలపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



గ్రామంలోని ఇండ్లు, తమతమ ఇండ్ల చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ కార్యదర్శి వి మల్లిఖార్జున్ గ్రామప్రజలకు సూచించారు. గురువారం జిపి సిబ్బందితో కలిసి గ్రామంలో శానిటేషన్‌తోపాటు మురుకుంటలను పూడ్చుతు, టిమోపాస్ పిచుకారీ చేయించారు. తడి, పొడి చెత్తను విడివిడిగా ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ నిర్వహించి గర్భిణీలకు, చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహార వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:*

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్ అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని 15వ వార్డు, 30వ వార్డులో గణపతి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను టిపిసిసి ఎస్టి సెల్ కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి హరినాయక్, కాంగ్రెస్ పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, వడ్డెరసంగం అధ్యక్షులు సంపంగి రామచంద్రు, కరుణాకర్, యుగంధర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వెనుకబడి ఉన్న విద్యార్థులను దత్తత తీసుకోవాలి

## హైస్కూల్స్‌ను సందర్శించిన జిల్లా విద్యాధికారి

*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

ఈ విద్యాసంవత్సరంలో ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాధికారి వి రాజేశ్వర్ కోరారు. మండలంలోని గూడూరు బాలుర ఉన్నత పాఠశాలతో పాటు తీగలవేణి, అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల హెచ్ఎంలకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. విద్యార్థుల హాజరు శాతం పట్ల ఉపాధ్యాయులు దృష్టి సారించి ఎక్కువ రోజులు పాఠశాలకు రాకుండా ఉన్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు అయ్యే విధంగా చూడాలన్నారు. తరగతి గదుల్లో వెనకబడి ఉన్న విద్యార్థులను ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు దత్తత తీసుకొని వార్షిక పరీక్షల్లో వారు ఉత్తీర్ణులయ్యే విధంగా తయారు చేయాలని సూచించారు. ఎస్ఎస్‌సిలో ఈ సారి విద్యార్థులందరూ 10 జీపిఎ సాధించే దిశగా కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని



నిర్వహిస్తున్న తీరును డిఇఒ పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని వేడిగా, శుచిగా విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా డిఇఒను ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఫరూక్, సదాశివ, రవికుమార్‌లు శాలువాలతో సన్మానించారు. సందర్శన కార్యక్రమంలో డిఇఒ వెంట ఎసిజిఇ ఎం శ్రీరాములు పాల్గొన్నారు.

# ఇంటింటికి తిరిగి జ్వర పీడితులను గుర్తించాలి

*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో ఆశ కార్యకర్తలు తమ పరిధిలోని ఇంటింటికి వెళ్లి జ్వర పీడితులను గుర్తించి చికిత్సకై వెంటనే వారిని పిహెచ్‌సిలకు తరలించాలని జిలాన్‌ఇ డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పుల ప్రసాద్ కోరారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సిలో గురువారం నిర్వహించిన ఆశ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేసారు. విష జ్వరాల కారక దోమల నివారణకు గ్రామగ్రామాన ప్రతి శుక్రవారం పంచాయతీ సిబ్బంది సహకారంతో డ్రైడే కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారిణి యమున, పారామెడికల్ సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సరుకుల పంపిణి

*కేసముద్రం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన మండలంలోని అమీనాపురం, నారాయణపురం, కిష్టాపురం, అర్పనపల్లి, ఉప్పరపల్లి గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఇన్ఫోసిస్ కార్పోరేట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. ఈమేరకు గురువారం ఆయా ఆర్గనైజేషన్ల ప్రతినిధులు ప్రభావిత గ్రామాలలో పర్యటించి 140 కుటుంబాలకు 17 రకాల వస్తువులతో కూడి నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేసారు.



ఈ సందర్భంగా నిర్మాణ్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ ఉషాకర్ మాట్లాడుతూ ఒక్కో కుటుంబానికి అందజేసిన నిత్యావసరాల విలువ రూ.3వేల చొప్పున ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, ఎంపిడిఓ ఉదయశ్రీ, తహసిల్దార్ దామోదర్, ఎంపిఓ హరిప్రసాద్, ఎస్ఐ మురళీధర్‌రాజు, సంస్థ కోఆర్డినేటర్లు మహేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణి

*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఇటీవల మృతి చెందిన అజీజ్, మహబూబ్‌పాషాల కుటుంబాలను కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు బియ్యం అందజేసారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన కనికరపు దేవేందర్ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, వంటి స్వామి, రాసమల్ల యాకయ్య, రసూల్, సయ్యద్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు పూజలో పాల్గొన్న సమ్మయ్యగౌడ్

*కేసముద్రం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



మండలంలోని విలేజ్ కేసముద్రంలో నాలుగేళ్లుగా కేవలం మహిళలే గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న తీరు ఇక్కడ ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రతి సంవత్సరం భాద్రపదమాసంలో వచ్చే వినాయకచవితి పర్వదినం నుండి తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలను ఈ మహిళలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా అందమైన మండపం ఏర్పాటు చేసి వినాయకుడిని ప్రతిష్టించి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ కూడా నిర్వహించడం వీరి ప్రత్యేకత. కాగా ఈ ఉత్సవాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న స్థానిక సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ గురువారం కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. నిర్వాహకులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ఆడపడుచులందరు ఉత్సాహంగా నిర్వహిస్తున్న ఈ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి వినాయకుడి విగ్రహాన్ని తానే ఇప్పించడం జరుగుతున్నదని, అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి కూడా సహకరిస్తున్నానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన మహిళలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌లు గురువారం పరామర్శించారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో గ్రామీణ వైద్యుడు శ్రావణ్ హఠాన్మరణం చెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన మంగ ఐలమ్మ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. మండలంలోని రాజన్‌పల్లి మాజీ సర్పంచ్ గట్టి ముత్తిలింగం మృతిచెందగా ఆయన చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గూడూరు ఎస్సీ కాలనీలో మృతి చెందిన మైదం బుజ్జమ్మ, చంద్రుగూడెంలో మృతి చెందిన కనికరపు దేవేందర్ కుటుంబ సభ్యులను కూడా వీరు పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాకుబ్‌పాషా, మండల మల్లేష్, వెంకన్న, లక్ష్మణ్, కృష్ణ, యాదగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిన్నఎల్లాపురంలో మన ఊరు మన బడి

*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని చిన్నఎల్లాపురం గ్రామంలో గురువారం మన ఊరు-మన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ చేపట్టారు. గతంలో 9 మంది విద్యార్థులతో నడుస్తున్న పాఠశాలలో ఈ కార్యక్రమం ద్వారా ఆ సంఖ్యను 20కి పెంచారు. ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 50 వరకు పెంచే లక్ష్యంతో ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఒక గంట అదనంగా విధులు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం పంపిణీ చేసారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహ, ఉపాధ్యాయులు పాపారావు, సంపత్‌రావు, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు బాలునాయక్, లక్కం యాకయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## అటవీ అధికారులు ఆదివాసీలను ఇబ్బంది పెట్టొద్దు

*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



పోడు జీవనాధారంగా వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలను అటవీ అధికారులు ఇబ్బందులకు గురిచేయవద్దని ఆదివాసీ జెఏసి చైర్మన్ దాట్ల నాగేశ్వర్‌రావు, కన్వీనర్ ఈసం సుధాకర్‌లు కోరారు. మండలంలోని మట్టెవాడ శివారు నేలవంచ ఆదివాసీ గ్రామాన్ని గురువారం వారు సందర్శించి అక్కడి ఆదివాసీలతో మాట్లాడారు. అక్కడ నెలకొని ఉన్న పోడు సాగు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీల స్థితిగతులను గుర్తించి అటవీ అధికారులు సహకరించాలని కోరారు. ఆదివాసీ కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేయకుండా చూడాలన్నారు. అటవీ హక్కు పత్రాలు ఉన్నవారు పంటలు సాగు చేసుకోవడానికి అడ్డంకులు పెట్టవద్దని, హక్కు పత్రాలు రాని వారికి కూడా వాటిని జారీ చేయాలని కోరారు. నేలవంచ ఆదివాసీల పోడు భూముల సాగు సమస్యల గురించి త్వరలో అటవీశాఖ ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ మంత్రిని కలిసి వివరిస్తామన్నారు. వీరి వెంట తుడుందెబ్బ నాయకులు సారయ్య, మల్లేష్, నరేష్ పాల్గొన్నారు.

# పెనుగొండ పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ

*కేసముద్రం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని పెనుగొండ హైస్కూల్‌ను జిల్లా విద్యాశాఖాధికారి వి రాజేశ్వర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి తరగతుల నిర్వహణ గురించి పలు సూచనలు చేసారు. ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఇందుకొరకు ప్రతి ఉపాధ్యాయుడు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకొని అభ్యసనంలో వెనకబడి ఉన్న విద్యార్థుల ప్రగతికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిజిఇ శ్రీరాములు, హెచ్ఎం యాదగిరి పాల్గొన్నారు.

## కేసముద్రంలో హెచ్ఐవిపై అవగాహన

*కేసముద్రం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

కేసముద్రం మండల కేంద్రంలో గురువారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఎయిడ్స్ పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఎయిడ్స్ పట్ల ఉన్న అపోహలను తొలగించాలని, హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపవద్దన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేకహోదా కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, డిపిఎ రవీందర్‌రావు, వైద్యాధికారులు శ్రావణ్‌కుమార్, లంబి కిషన్, పురుషోత్తం, సంస్థ సిబ్బంది రమాదేవి, సరోజ, జ్యోతి, చిట్టెమ్మ, శశిధర్, మండల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## నష్టం అంచనా నివేదికలు అధికారులు సత్వరమే అందించాలి



### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పర్యటించి సత్వరమే నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో సంభవించిన వరదనష్టంపై అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలెక్టర్ శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత శాఖ అధికారులకు తగు ఆదేశాలను జారీచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలు, ఒక మున్సిపాలిటీలో వర్షాలకు జరిగిన నష్టాన్ని ఇంజనీరింగ్, తహసీల్దార్, ఎంపీడీవో సంబంధిత జిల్లా శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సంయుక్తంగా పర్యటించి సమన్వయంగా అంచనాలు రూపొందించి ఈనెల 8వ తేదీలోగా నివేదికలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకూడదన్నారు. దెబ్బతిన్న రహదారులు, వరదల్లో కొట్టుకపోయిన గొర్రెల వివరాలు, పంటనష్టం వివరాలు తదితర వివరాలపై రూపొందించిన నివేదికలను ఈ నెల 8వ తేదీలోగా ఆర్డీవోల ద్వారా ధ్రువీకరణ పొంది అందించాలని తెలియచేశారు.

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ



**మహబూబాబాద్,సెప్టెంబర్12,ప్రభాతవార్త:**

ఈ నెల 28న జరిగే లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ పిలుపునిచ్చారు. గురువారం వారు మాట్లాడుతూ జిల్లాపరిధిలోని అన్ని కోర్టుల్లో కొన్ని వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అట్టి కేసులను రాజీ చేసేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం అన్నారు. ఇరు పక్షాలు రాజీపడి లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని తద్వారా ప్రశాంతమైన జీవితాన్ని గడుపొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, అధనపు ఎస్పి చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావు, కోర్టు పిపి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

### విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కృషిచేయాలి

### నిస్సహాయ మహిళలకు అండగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గురువారం జిల్లాకేంద్రంలోని ధర్మకంచ పరిధిలోగల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, సఖీ కేంద్రాన్ని, చౌడారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలతోపాటు గ్రామంలోని రేషన్‌షాపును కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. పట్టణంలోని ధర్మకంచలోని పీహెచ్‌సీలో ఓపీ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్‌లను తనిఖీచేశారు. రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది ఎప్పటికీ అందుబాటులో ఉండాలన్నారు. మందుల నిల్వలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, ఆస్పత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఆశా వర్కర్లతో చేపట్టిన ఇంటింటి సర్వేలో జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి అందుకు తగిన రక్తపరీక్షలు చేసి సరైన చికిత్స అందించాలని, వారి వివరాల నివేదికను సమర్పించాలని, ఆస్పత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం అందించాలని తెలిపారు.

**విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కృషిచేయాలి..:**

చౌడారం గ్రామంలోగల కస్తూర్బాగాంధీ పాఠశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా మరుగుదొడ్లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన సరుకులను ఉపయోగించాలని, సంబంధిత నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కింద వారికి అందిస్తున్న భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కావాల్సిన వివిధ సౌకర్యాలపై ఆరాతీశారు. విద్యార్థులు వచ్చే ఏడాది టెన్త్ ఫలితాలలో 10జీపీఏ తప్పనిసరిగా సాదించాలన్నారు. వంద శాతం ఫలితాలతో జిల్లాకు పేరుతీసుకరావాలని సూచించారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. అనంతరం గ్రామంలోని రేషన్‌షాపును కలెక్టర్ తనిఖీచేసి నిత్యావసర వస్తువుల ధరల పట్టికను ఖచ్చితంగా ప్రదర్శించాలని, ప్రజలకు ఎట్టిపరిస్థితుల్లోనూ అసౌకర్యం కలిగించరాదన్నారు.

**నిస్సహాయ మహిళలకు అండగా ఉండాలి..:**

సఖీ కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలకు అండగా నిలుస్తూ వారికి ధైర్యం చెప్పాలని, స్వయం సహాయక సంఘాల మహిళలతో గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని, స్థానిక పోలీస్‌శాఖ అధికారుల సహాయం తీసుకొని నిస్సహాయ మహిళల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి



**గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:**

మండల పరిధి రాంపురం గ్రామసమీపంలో ఉన్న పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వంతో మాట్లాడి నావంతు కృషి చేస్తానని ఎమ్మెల్సి కోదండరాం అన్నారు. గురువారం స్థానిక పాఖాలయేటి చెక్‌డ్యాంను నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. పాఖాలయేటిపై తక్కువ ఎత్తులో నిర్మాణం చేపట్టడం రవాణాకు రక్షణ లేకుండా ఉందని, కొద్దిపాటి వరదకు చెక్‌డ్యాం మీదుగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని సూచించారు. ప్రతియేటా వానాకాలం మూడు నెలలతో పాటు సంవత్సరం పొడుగునా అప్పుడప్పుడు వరదతాకిడి రాకపోకలు నిలిచిపోతు సమీప గ్రామాల ప్రజలు అరిగోసలు పడుతున్నారని, ప్రభుత్వాలు మారుతున్నా పాలకులు ఇచ్చిన హామీలుహామీలుగానే నిలిచిపోతున్నాయని ఇప్పటికైనా నిర్లక్ష్యం చేయక నిర్మాణం చేపట్టుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని టిజెఎస్ రాష్ట్రనాయకులు గిన్నారపు మురళితారక రామారావు కోదండరాంకు వివరించి కోరారు. మండల ప్రజల ప్రధాన సమస్యగా మూలుగుతున్న చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ విషయమై ప్రభుత్వం దృషికి తీసుకెళ్ళి నిర్మాణానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో టిజెఎస్ రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, బైరి రమేష్, ఎం. నర్సయ్య, అంబటి శ్రీను, గోపగాని శంకర్‌రావు, ఎడ్ల రాజేందర్, మాజీ అద్యాపకులు నాగేందర్, మాజీ టిఎన్జిఓ ఖమ్మం జిల్లానేత కూరపాటి రంగరాజ్, తదితరులు వారి వెంట ఉన్నారు.

## గణేష్ పూజకు మట్టి ప్రతిమలనే వినియోగించాలి



### అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

**జనగామ టౌన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నిర్వహించే గణేష్ పూజకు మట్టి ప్రతిమలనే వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం నెహ్రూపార్కు వద్ద లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో ఉచిత గణేష్ మట్టి ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య తో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొని భక్తులకు మట్టితో తయారుచేసిన గణేష్ విగ్రహ ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న సేవలను కొనియాడుతూ భక్తులుకూడా పర్యావరణ హితం కోరుకోవాలని, రంగులతో తయారుచేసిన విగ్రహాలను వినియోగించరాదని, జలజీవరాశులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రంగులు వివిధ రసాయనాలతో ఉంటూ జలాన్ని కలుషితం చేస్తాయని, జీవరాశులు నశించిపోతాయన్నారు. మట్టి ప్రతిమల వల్ల మట్టి నీటిలో కరిగిపోతుందని, తద్వారా జీవరాశులకు ప్రమాదం ఉండదని, వాతావరణం పరిరక్షింపబడుతుందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా ఆరోగ్యశాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల యూనియన్(సిఐటియు) ఆద్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ముల్కనూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌కు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆశావర్కర్లను పర్మినెంట్ చేసి కనీసవేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల భారినపడకుండా నిత్యం అందుబాటులో ఉండటమే కాక ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులసంఖ్య పెంచడంలో ఆశాల పాత్ర కీలకమైందన్నారు. 45, 46వ ఇండియన్ ఆశావర్కర్ యూనియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారస్‌ల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీసవేతనం, పిఎఫ్, ఈఎస్‌ఐలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు పి.రమాదేవి, ఎం.రమణ, పి.ఉమాదేవి, పి.సుజాత, నాగరత్నం, నమ్మి, తదితరులున్నారు.

## సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టికి తీరనిలోటు

**గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:**

సిఇపెం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆదర్శ పార్లమెంటేరియన్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టి మార్క్సిస్టు ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఆయనచిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అనారోగ్యంతో చికిత్స పొందుతు మరణించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీతారాం ఏచూరి విద్యార్థి దశనుండియే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని వామపక్షాల ఉద్యమాలకు ఆకర్షితులై తుదిశ్వాసవరకు ఎర్రజెండాను వీడని గొప్ప నాయకుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, కందునూరి ఈశ్వరలింగం, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, అలవాల సత్యవతి, అంబటి వీరస్వామి, అలవాల రామకృష్ణ, కుంట రామకృష్ణ, ఎస్. నాగరాజు, గుండెటి వీరభద్రం, ప్రవీణ్, రామకృష్ణ, మైసా అశోక్, భిక్షం, కోటయ్య, రాము, అంజయ్య, రాంబాబు, సాయి, తదితరులున్నారు.